


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


అమరావతిని జగన్ అడ్డుకోలేరు: మంత్రి నారాయణ




సంపుటి : 14 | సంచిక : 11 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 09-01-2026 | పేజీలు :12 | వెల :03/-


## మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

**పల్లె వెలుగు జనవరి 8**




ఇద్దరు భారతీయులు డ్రగ్స్ అక్రమ రవాణా చేశారన్న తీవ్రమైన నేరారోపణపై విచారణ జరిపిన కువైట్ లోకల్ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. వారికి మరణ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.కువైట్ చట్టాల ప్రకారం.. డ్రగ్స్ సరఫరా, హత్య, అత్యాచారాల వంటి కేసుల్లో శిక్షలు చాలా కఠినంగా ఉంటాయి. ఇటీవల కాలంలో డ్రగ్స్ మాఫియాపై యుద్ధం ప్రకటించింది కువైట్ ప్రభుత్వం. విమానాశ్రయాలు, ప్రయాణ సమయంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని తనిఖీలు చేస్తున్నారు. కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ ఆదేశాల మేరకు కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో ఎక్కువగా నిఘా పెట్టారు అధికారులు. పక్కా సమాచారం రావడంతో ఇద్దరు భారతీయులను తాజాగా అదుపులోకి తీసుకున్నారు.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిఆ ఇద్దరి నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథాంఫెటమైన్ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటంతో వీరికి మరణ శిక్ష ఖరారు చేస్తూ సంచలన తీర్పునిచ్చింది అక్కడి కోర్టు. కొంత కాలంగా వీరిద్దరూ అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాలతో సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా.. కువైట్ లో పెద్దఎత్తున డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు ఆరోపణలు రుజువయ్యాయి. కువైట్‌లో మాదకద్రవ్యాలను పూర్తిగా రూపుమాపే క్రమంలో మానవ హక్కుల సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ, దేశ భద్రత దృష్ట్యా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని అక్కడి ప్రభుత్వం వాదిస్తోంది.

## చీర,తాంబూలాలతో మంత్రులు సీతక్క, సురేఖకు కేసీఆర్ స్వాగతం

**పల్లె వెలుగు జనవరి 8**




మేడారం జాతరకు కేసీఆర్‌ను అధికారికంగా ఆహ్వానించారు మంత్రులు సీతక్క, కొండా సురేఖ. ఇవాళ ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు వెళ్లిన మహిళా మంత్రులు కేసీఆర్‌ను మేడారం మహా జాతరకు రావాలని ఆహ్వానపత్రిక అందించారు. చీర, జనవరి 8: సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర రావు(కేసీఆర్)ను తెలంగాణ మంత్రులు దనసరి అనసూయ (సీతక్క), కొండా సురేఖ కలిశారు. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రావాలంటూ తెలంగాణ ప్రభుత్వం తరపున ఆహ్వాన పత్రికను అందజేశారు.రాజకీయాలకతీతంగా ఈ పవిత్ర జాతరను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ జాతరలో అందరూ పాల్గొనాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా కోరారు. తమ ఆహ్వానానికి కేసీఆర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. జాతరకు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను ఆహ్వానిస్తున్నామని సీతక్క తెలిపారు. ములుగు జిల్లాలో జరిగే ఈ మహా జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్‌కు కూడా మంత్రులు ఆహ్వాన పత్రికలు అందజేశారు.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండి శ్రీశీ మేడారం జాతరకు రావాలంటూ తెలంగాణ మంత్రులు ఆహ్వాన పత్రికను అందజేసిన విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతా హ్యాండిల్‌లో తెలియజేసింది. సదరు వీడియోనూ పోస్టు చేసింది. మహిళా మంత్రుల్ని కేసీఆర్ బాగున్నరా.. అమ్మ! అంటూ ఆత్మీయంగా ఆహ్వానించారని.. ఇంటికి వచ్చిన అతిథులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సాదర ఆహ్వానం పలికారని తెలిపారు.

## టీడీపీని విజయపథంలో నడిపిద్దాం

**పల్లె వెలుగు జనవరి 8**

- టీడీపీని విజయపథంలో నడిపిద్దామని చిత్తూరు పార్లమెంటు నూతన అధ్యక్ష, కార్యదర్శులు షణ్ముగరెడ్డి, సునీల్‌కుమార్ చౌదరి పిలుపునిచ్చారు.
- చిత్తూరు, పూతలపట్టు, గంగాధరనెల్లూరు, పలమనేరు, నగరి, చంద్రగిరి, కుప్పం నియోజకవర్గాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.
- పార్టీ కార్యాలయం కిక్కిరిసింది.



## ఏపీ అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు హైకోర్టు ఆదేశం రద్దు!


**పల్లె వెలుగు జనవరి 8**




,ప్రభుత్వ ఉద్యోగులపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించింది.: ఏపీ అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు.. హైకోర్టు ఆదేశం రద్దు!ూూ జశీతీతీబజ్‌అశీఅ ఝుంవంన్యూఢిల్లీ, జనవరి 8: ఆంధ్రప్రదేశ్‌లో 20162020 మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల (డిస్‌ప్రపోర్షనేట్ అసెట్స్) అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన 13 ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిఏపీ విభజన తర్వాత విజయవాడలోని ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్(జ×ఖ)ను ప్రత్యేక పోలీస్ స్టేషన్‌గా అధికారికంగా నోటిఫై చేయలేదన్న టెక్నికల్ కారణంతో హైకోర్టు ఆ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన కేసులో హైకోర్టు ఆదేశాన్ని సుప్రీంకోర్టు రద్దు చేస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించింది.ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, సిద్ధార్థ్ అగర్వాల్ వాదనలు వినిపించారు.

## జిల్లాల పునర్‌వ్యవస్థీకరణపై చర్చ

**పల్లె వెలుగు జనవరి 8**



రాష్ట్రంలో జిల్లాలను పునర్ వ్యవస్థీ కరిస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. జిల్లాల పునర్ వ్యవస్థీ కరణపై చర్చ ప్రతినిధి, కరీంనగర్) రాష్ట్రంలో జిల్లాలను పునం వ్యవస్థీ కరిస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ అంశంపై జిల్లాలో జోరుగా చర్చలు సాగుతున్నాయి. ప్రధానంగా హుజురాబాద్ కేంద్రంగా పీవీ జిల్లా ఏర్పాటు మళ్లీ తెరపైకి వస్తున్నది. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కరీంనగర్ జిల్లాలో కలుపుతారా... చిన్న జిల్లాలను ఎత్తేసే ప్రతిపాదనలో భాగంగా రాజన్నసిరిసిల్ల జిల్లాను కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో కలిపేస్తారా అన్న అంశాలపై ఉమ్మడి జిల్లాలో చర్చించుకుంటున్నారు. అధికార కాంగ్రెస్‌తోపాటు అన్ని రాజకీయపార్టీల్లో, ఉద్యోగ వర్గాల్లో, ప్రజల్లో ప్రస్తుతం ఇదే అంశం హాట్ టాపిక్‌గా మారింది.

## కో ఆప్షన్ పదవులపై కన్ను

**పల్లె వెలుగు జనవరి 8**




గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసి గతనెల 22వ తేదీన నూతన పాలకవర్గాలు కొలువుదీరగా, కొందరు స్థానిక నాయకులు పంచాయతీల్లో ఉండే కోఆప్షన్ పదవులపై కన్నేశారు. పెద్దపల్లి)గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసి గతనెల 22వ తేదీన నూతన పాలకవర్గాలు కొలువుదీరగా, కొందరు స్థానిక నాయకులు పంచాయతీల్లో ఉండే కోఆప్షన్ పదవులపై కన్నేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో ముగ్గురు చొప్పున కోఆప్షన్ సభ్యులుగా నియమించుకునే అవకాశం పంచాయతీరాజ్ చట్టం కల్పించింది. దీంతో ప్రభుత్వం కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు త్వరలోనే షెడ్యూల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ వచ్చేలోపే కొత్త పాలకవర్గం మద్దతు కూడగట్టుకొని కోఆప్షన్ పదవులు దక్కించుకోవడానికి ఆశావాహులు అప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టారు. జిల్లాలో 263 గ్రామపంచాయతీలు ఉండగా, రామగిరి మండలం పెద్దంపేట్ పంచాయతీ మినహా 262పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. పెద్దంపేట్‌లో ఒక అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ విషయంలో తప్పిదం జరగడంతో సదరు అభ్యర్థి హైకోర్టును ఆశ్రయించడంతో ఎన్నికను వాయిదా వేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో అక్కడ ఎన్నికలు నిలిచిపోయాయి. 262గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. 13గ్రామాల సర్పంచ్ పదవులు ఏకగ్రీవం కాగా, 600కు పైగా వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. నామినేషన్ల ఉపసంహరణలు, ఏకగ్రీవాల సమయంలో కోఆప్షన్ పదవుల ఆశలు చూపి అభ్యర్థులను పోటీనుంచి తప్పించిన సందర్భాలు ఉన్నాయి.కోఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించిన షెడ్యూల్ నోటిఫికేషన్ ఇంకా జారీ కావలసి ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో నిలబెట్టుకోవాలని గెలుపునకు సహకరించామని మరికొందరు కోఆప్షన్ పదవులను ఆశిస్తున్నారు. గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాల చుట్టూ తిరగడంతోపాటు ముఖ్యనేతల చుట్టూ కోఆప్షన్ పదవుల కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శుక్రవారం 08-01-2026

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 8:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాధితులను రప్పించి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు వెలుగోడు బండి ఆత్మకూరు మహానంది మండలాలకు చెందిన బాధితులకు నిధులు మంజూరయ్యాయి. బండి ఆత్మకూరు మండలంలోని సంత జుటూరు, నారాయణపురం,బండి ఆత్మకూరు, ఎర్రగుంట్ల, పార్నపల్లి,ఏకోడూరు గ్రామాలకు చెందిన పలువురు పేదలు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద బాధితులకు నిధులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజల వైద్య చికిత్సలకు మంజూరైన ఈ నిధులు ఆర్థికంగా వారికి ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో 79 మంది లబ్ధిదారులకు మంజూరైన 38 లక్షల రూపాయల చెక్కులను ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రత్యేకించి ఏ కోడూరు గ్రామంలో ఒకే కుటుంబంలో ఇద్దరికీ నిధులు మంజూరు అయ్యాయి దూదేకుల హుస్సేన్ సా అనే వ్యక్తి కుటుంబానికి 20,300 రూపాయలు మంజూరు కాగా నూరుబాషా అనే వ్యక్తికి 25 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన క్లస్టర్లు, బూత్ కన్వీనర్లు, పార్టీ ఇన్చార్జి లతోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భ్యాటరీ దొంగల అరెస్టు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 8 :**



బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చిన్న దేవలాపురం గ్రామానికి చెందిన ఇరువురు రైతులకు సంబంధించిన ట్రాక్టర్ల బ్యాటరీల చోరీ కేసులో నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ పేర్కొన్నారు. చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన రామయ్య కాజా హుస్సేన్ అను ఇరువు రైతులకు చెందిన ట్రాక్టర్ల బ్యాటరీలను ఈనెల ఆరవ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ విషయాన్ని పోలీసులు సీసీ కెమెరాల ద్వారా గుర్తించి విచారించినట్లుగా తెలుస్తోంది. వెలుగోడు మండలం మాధవరం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు శ్రీను అని ఇద్దరు వ్యక్తులను బ్యాటరీలను చోరీ చేసినట్లుగా గుర్తించి వారు ఇరువురిని అరెస్టు చేశారు. ఇరువురు వ్యక్తుల నుండి 13 వేల రూపాయల విలువ చేసే బ్యాటరీలను స్వాధీనం చేసుకోవడంతో పాటు దొంగతనానికి వినియోగించిన ఆటోను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిని రిమాండ్ కు పంపడం జరిగిందని ఎస్ఐ వివరించారు.

## కాలం చెల్లిన మందులు అమ్మారా! ఖబర్దార్!



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 8:**

అనుమతులు లేని క్రిమిసంహారక మందులు కాలం చెల్లిన ఎరువులు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటామని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ హెచ్చరించారు. గురువారం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని తిరుమల ఆగ్రో ఏజెన్సీ తో పాటు శివ ఓంకారేశ్వర ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలోని స్టాకు రిజిస్టర్లు, బిల్లులను పరిశీలించడంతోపాటు గిడ్డంగులలోని ఎరువుల బస్తాలను తూకం వేశారు. ఎరువుల నిలువల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. యూరియా స్టాక్ వివరాలు స్టాక్ బోర్డులో వివరాలు ప్రతి దుకాణంలో పొందుపరిచి స్టాక్ రిజిస్టర్ బిల్లుబుక్కులను అప్డేట్ చేసుకోవాలని అన్నారు. స్టాక్ రిపోర్టును ప్రతినెలా మూడో తేదీలోపు వ్యవసాయ అధికారి కార్యాలయానికి సమర్పించాలని వ్యవసాయాధికారి పవన్ కుమార్ షాపు యజమానులకు సూచించారు.

# పదవతరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ












**నందవరం పల్లె వెలుగు జనవరి 8**

స్థానిక కెజిబివి పాఠశాలలో చదువుతున్న 36మంది పదవతరగతి విద్యార్థులకు యూటీఎఫ్ రాష్ట్ర సంఘం ప్రచురించిన పదవతరగతి మోడల్ పేపర్స్ , మెటీరియల్ ను కేజీబీవీ స్కూల్ ఇంచార్జ్ పద్మలత ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు యస్. దావీదు, పూర్వజిల్లా అధ్యక్షులు జె. ఎల్లప్ప, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆర్. వెంకట్రాముడు, ఏ. రవికుమార్, మహిళా విభాగం కన్వీనర్ యం. ఉమాదేవి లు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు సామాజిక స్పృహతో ఎటువంటి లాభాపేక్ష లేకుండా పదవతరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి, వెనుకబడిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన ఈ పుస్తకాలను వినియోగించుకోని అందరూ ఉత్తీర్ణులు కావాలని కోరారు. కేజీబీవీ పాఠశాలకు 36పుస్తకాలను కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం , హనుమంతు ఉచితంగా పంపిణీ చేశారు.అలాగే మండలంలోని 5 ఉన్నతపాఠశా లలు నందవరం, నాగలదిన్నె, ముగతి, కనకవీడు, ఇబ్రహిపురం ఒక్కొక్క పాఠశాలకు 25 చొప్పున మొత్తం 125 పుస్తకాలను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు యం. శ్రీనివాసులు, విజయకుమారి దంపతులు ఉచితం పంపిణీచేశారుహాలహర్వి ఉన్నతపాఠశాలకు14 పుస్తకాలను యూటీఎఫ్ నాయకులు మహబూబ్ బాష అందజేశారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు నరసింహులు, నరసన్న, వీరుపాక్షి, రాజశేఖర్, నరసన్న, నాగరాజు, కె. రాజు, భాగ్యరాజు, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

# భూమిపై రైతుకు భరోసా కల్పించేందుకే ప్రభుత్వ రాజముద్రణతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**పల్లె వెలుగు నందికొట్కూరు.**





భూమిపై రైతుకు భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ రాజముద్రణతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నారని, గత వైసీపీ వై ఎస్ జగన్ పాలనలో ఫోటోల పిచ్చితో రైతులను ఆగం చేశారని, రైతుల ఇళ్ల వద్దకే అధికారులు వచ్చి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం మా మంచి ఉమ్మడి ప్రభుత్వంకే దక్కిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రెవెన్యూ వ్యవస్థను ప్రక్షళన బాట పట్టించి, రాజముద్రణతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నారనీ, ఏడాదిలోనే రెవెన్యూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో భూముల రీసర్వే పేరుతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించారని ఆమె విమర్శించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ భూముల హద్దురాళ్లపై కూడా జగన్ ఫోటోలు ముద్రించి తన పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. రాష్ట్రంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాలో 51,017 రాజముద్రణతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. కొత్త పాస్ పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రణతో పాటు క్యూ ఆర్ కోడ్ తో భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక సాంకేతికతతో చంద్రబాబు ప్రభుత్వం ముద్రించడం జరిగిందన్నారు. రైతులు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేస్తే ఉచితంగా సరిదిద్దుతూ కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో మిడ్తూరు తహసీల్దార్ టీ. శ్రీనివాసులు, వి ఆర్ ఓ ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీఓ సురేష్, టీడీపీ సీనియర్ నాయకులు చెరుకుచెర్ల రఘురామయ్య, తిమ్మాపురం టీడీపీ నాయకులు శ్రీనివాస రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, మిడ్తూరు భగీరథ రెడ్డి, జలకనూరు స్వామిరెడ్డి, శేషిరెడ్డి, కొనేటమ్మ పల్లె రఘురామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ నగర్ లో మౌలిక వసతులు కల్పించాలి సిపిఐ







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన వైయస్సార్ నగర్ లో సీసీ రోడ్డు డ్రైనేజీలు వీధిలైట్లు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ అన్నారు .వైయస్సార్ నగర్ సిపిఐ శాఖ సమావేశం ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పై నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ నగర్ 2007 వ సంవత్సరంలో ఏర్పాటు కావడం జరిగిందని తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు అక్కడ ఎటువంటి మౌలిక వసతులు లేవు అని తెలిపారు. ముఖ్యంగా వైయస్సార్ నగర్ లోని రెండవ ట్యాంక్ దగ్గరన అన్ని రహదారులలో సిసి రోడ్లు లేవు, డ్రైనేజీలు లేదని , వర్షాకాలం వచ్చిందంటే చిన్నపాటి వర్షానికే రహదారులన్నీ వర్షపు నీటిలో బురదతో తేలతో పాములతో విష పురుగులతో అక్కడివారు అనేక ఇబ్బందులకు గురి అవుతూ ఉంటారు అని తెలిపారు. వైయస్సార్ నగర్ ఏర్పడి 20 సంవత్సరములు కావస్తున్న ఎంతమంది ప్రజాప్రతినిధులు వచ్చిన ఈ ప్రాంతం అభివృద్ధి కావడం లేదు వైయస్సార్ నగర్ లో మౌలిక వసతులు కల్పించేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు .అనంతరం వైయస్సార్ నగర్ సిపిఐ నూతన శాఖను 30 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . కార్యదర్శిగా శివరాజు సహాయ కార్యదర్శులుగా జగదీష్ ఎం విజయకుమార్ లను వెన్నుకోవడం జరిగింది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# జీనత్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్,ఉచిత మెడిసిన్స్ పంపిణీ







.పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక టీచర్స్ కాలనీలో ఉన్న జీనతుల్ ఖురాన్ బాలికల మద్రాసలో జీనత్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి4 మార్గదర్శి బంగారు కుటుంబంలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంప్ మరియు ఉచిత మెడిసిన్స్ పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా టీడీపీ 24 వ వార్డు ఇంఛార్జ్ అడ్వకేట్ సాయిరాం రాయల్ పాల్గొన్నారు.పి4 ప్రభుత్వ కోఆర్డినేటర్ వెంకట చెన్నయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.డా. ఆఫ్రిన్ సుల్తానా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, విద్యార్థినిలకు ఉచిత పరీక్షలు చేసి వారికి కావలసిన మెడిసిన్ అందజేశారు. సాయిబాబా నగర్ లో ఉన్న ఫార్మసీ అండ్ జనరల్ స్టోర్ భాష సహకారంతో ఈ మెడిసిన్స్ పంపిణీ చేస్తున్నామని జీనత్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ తెలిపారు. వార్డు ఇంచార్జ్ సాయిరాం మాట్లాడుతూ గత కొంతకాలంగా జీనత్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ట్రస్ట్ విద్యారంగం తో పాటు, ఇతర రంగాలలో కూడా తమ సేవలను నిర్వహిస్తూ పేదలకు అవసరమయ్యే ఎన్నో కార్యక్రమాలను చేశారని తెలిపారు. కులమతాలకు అతీతంగా భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తారని వారికి ఎప్పుడు ఏ ఆపద వచ్చిన తన తోడుంటానని అన్నారు.

# వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో నంద్యాల జిల్లా ముందుండాలి

**-వీబీజీ రామ్ జీ ద్వారా ఉపాధి, జీవనోపాధి కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు చైర్మన్ లంకా దినకర్.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 లక్ష్యాల సాధనకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వికసిత్ భారత్ – స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. వీబీ–జీ రామ్ జీ, వైద్య–ఆరోగ్యం, విద్య, జల్ జీవన్ మిషన్, అమృత్ 1.0 & 2.0, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా ఇరవై సూత్రాల కార్యక్రమం (వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర ప్రదేశ్) చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 లక్ష్యాల సాధనకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య, విద్యా రంగాల్లో స్పష్టమైన ఫలితాలు రావాలన్నారు.ఉపాధి హామీ వీబీజీ రామ్ జీ201924 మధ్య ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ ఎంటైటిల్మెంట్, వాస్తవ వ్యయం మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని, లేబర్ వేతనాలు 100 శాతం వినియోగించినట్లు చూపడంలో అనుమానాలు ఉన్నాయని చైర్మన్ తెలిపారు. కేవైసీ తర్వాత తగ్గిన లబ్ధిదారులపై స్పష్టత తీసుకురావాలని, అవకతవకలను అరికట్టి నిజమైన కూలీలకు న్యాయం చేయాలని ఆదేశించామన్నారు. పని దినాలు 100 నుండి 125కి పెంపు, రైతులకు 60 రోజుల మినహాయింపు అనంతరం మొత్తం 185 రోజులు కూలి లభించేలా కేంద్రం తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ ద్వారా నంద్యాల జిల్లాకు అధిక నిధులు రాబట్టేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.వైద్య ఆరోగ్య రంగంజిల్లాలో 100 శాతం ప్రసవాలు ఆసుపత్రులలోనే జరుగుతున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్‌డిసెంబర్ మధ్య 21,481 మంది శిశువులు జన్మించారు. జననీ సురక్షా యోజన (జీఎ్‌), సుఖీభవ ద్వారా 3,125 మంది గర్భిణీలకు రూ.29.03 లక్షలు, జననీ శిశు సంరక్ష కార్యక్రమం (జీూఖ) కింద రూ.18.55 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కింద 202425లో మొదటి కాన్పు 7,492, రెండో కాన్పులో ఆడ శిశువు 3,904 మందికి కలిపి 11,396 మందికి నగదు బదిలీ చేశారు. 202526 నుండి ఐసీడీఎస్ ద్వారా అమలు చేయగా ఇప్పటివరకు 5,451 మందికి సహాయం అందించారు. ఐఎంఆర్ రాష్ట్ర సగటు 18 కాగా, నంద్యాల జిల్లా 7గా, ఎంఎంఆర్ రాష్ట్ర సగటు 39 కాగా, జిల్లా 36గా నమోదైందన్నారు.అనీమియా ముక్త్ భారత్ స్క్రీనింగ్‌రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ( ఆర్ బి ఎస్ కె) కింద 2,86,324 మందిలో 2,51,964 మందికి స్క్రీనింగ్ పూర్తి చేసి, 7,267 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. ఆర్కెఎస్కె ద్వారా 41,255 మంది కిశోరకిశోరీలను కవర్ చేస్తున్నారు.ఆయుష్మాన్ భారత్ ఎన్టీఆర్ వైద్య సేవడబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 1.50 లక్షలకు పైగా వైద్య సేవలు అందించామని తెలిపారు. 108 (30), 104 (34), 102 (19) వాహనాల ద్వారా సేవలు కొనసాగుతున్నాయని, రెస్పాన్స్ టైమ్ తగ్గించేందుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు.విద్యా రంగంతల్లికి వందనం పథకం కింద జిల్లాలో 2.49 లక్షల మంది విద్యార్థులకు రూ.325 కోట్లు అందిస్తున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా 1.39 లక్షల విద్యార్థులకు నోటుపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు, ఇతర మౌలిక సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు.పీఎం శ్రీ మన బడి మన భవిష్యత్‌జిల్లాలో 221 మోడల్ ప్రాథమిక పాఠశాలలు, 44 పీఎం శ్రీ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయి. పీఎం శ్రీ పథకం కింద రూ.6.47 కోట్లు మంజూరు కాగా, రూ.3.21 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తయ్యాయని, మిగిలినవి మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజనం పీఎం పోషణ్ కింద జిల్లాలోని 1,354 పాఠశాలల్లో 1.24 లక్షల విద్యార్థుల్లో 1.15 లక్షల మందికి వారంలో ఐదు రోజులు కోడి గుడ్డుతో పౌష్టికాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.తాగునీరు అమృత్, జల్ జీవన్ మిషన్‌సురక్షిత తాగునీరు స్వర్ణాంధ్ర సాధనలో కీలకమని పేర్కొంటూ, నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 1.0 పనులు పూర్తికావస్తున్నాయని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అమృత్ 2.0 ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు.పీఎం సూర్య ఘర్ పథకం అమలులోనూ వేగం పెంచాలని సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 4.67 సెంట్ల స్థలం కేటాయింపు పాణ్యం






జనవరి 8 పల్లె వెలుగు :

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 4.67 సెంట్ల స్థలాన్ని ఎస్సార్బీసీ కాలనీలో కేటాయించి నియామక పత్రాన్ని ప్రిన్సిపాల్ శోభ రాణి కి తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి గురువారం అందజేశారు.త్వరలో కేటాయించిన స్థలానికి కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేస్తామని అన్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ,విద్యాశాఖ కమిషనర్ విద్యాధికారులకు, తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి కృషి ఫలితంగా ఈ స్థలం కేటాయించడం జరిగిందని ప్రిన్సిపల్ శోభారాణి,అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు హర్ష వ్యక్తం చేశారు.మండలం లో గత ప్రభుత్వంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడిందే గాని విద్యార్థులకి స్థలం కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉండేది.కానీ ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులు ఎన్నో సార్లు ధర్నాలు చేసిన కృషి ఫలితంగా ఎస్ఆర్బిసి స్థలం లో 4.67 సెంట్ల స్థలాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించడం వలన చాలా సంతోషంగా ఉన్నది అని విద్యార్థి ప్రజాసంఘాల నాయకులు బత్తిని ప్రతాప్,వనం వెంకటాద్రి తెలిపారు.మండలంలో ఉన్న 18 గ్రామాల నుండి దాదాపుగా 200 మంది విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోకుండా పాణ్యం లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నంతస్థాకి ఎదగాలని స్థానిక ప్రజలు, విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా నూతన కమిటీ-నంద్యాల జిల్లా అధ్యక్షురాలుగా నూకల శ్రీలక్ష్మి



నంద్యాల ప్రతినిధి. జనవరి 08. (పల్లె వెలుగు ):

నంద్యాల జిల్లాలో బీజేపీ మహిళా జిల్లా కమిటి ప్రకటన భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో మహిళా మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షురాలుగా శ్రీలక్ష్మి ని ప్రకటించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టరు.నంద్యాల జిల్లా మహిళా జిల్లా కమిటి నియామక ప్రక్రియ జరిగినది.

## శ్రీ సరస్వతి శిశు మందిరం హై స్కూల్ కు బెంచీలు అందజేసిన పూర్వ విద్యార్థులు



బేతంచర్ల ప్రతినిధి. జనవరి08, ( పల్లె వెలుగు ):-

శ్రీ సరస్వతి శిశుమందిరం హైస్కూల్. బేతంచెర్ల నందు 2004-05 చెందిన పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాల కు 16 గురువారం నాడుఅందచేశారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు సుజిత్ కుమార్, సునీల్ కుమార్, ఉపేంద్ర, మహేష్, వెంకటేష్ మరియు ప్రభంద కారిణి ప్రెసిడెంట్ కార్యదర్శిం, పాఠశాల గౌడ్ పాల్గొన్నారు.

## మురిపించే ముందస్తు సంక్రాంతి సంబరాలు:

-శ్రీ రవీంద్ర భారతి పాఠశాల యందు:-



గడివేముల మండలం:-



శ్రీ రవీంద్ర భారతి పాఠశాల యందు నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. పాఠశాల యాజమాన్య0 వారు ఉపాధ్యాయబృందం, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, వేడుకల్లో పాల్గొన్నారు. విభాగాల వారిగీ విద్యార్థినులు వేసిన రంగవల్లిలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. సాంప్రదాయ కళల ప్రదర్శనతో పాటు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది. అంతరించిపోతున్నకళలను, మన సంస్కృతిని విద్యార్థులకు తెలియజేసేందుకే ఈ సంబరాలు నిర్వహించినట్లు యాజమాన్యం వారు తెలిపారు. రంగవల్లిలు, విభాగంలో గెలుపొందిన విద్యార్థులకు యాజమాన్యంవారు బహుమతులను అందజేశారు. విద్యార్థులు పతంగులని ఎగిరేయడం వివిధ సాంస్కృతిక కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శుక్రవారం 08-01-2026

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు పటిష్టంగా అమలు చేయాలి.

### 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధన దిశగా కేంద్ర ప్రాయోజిత పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా, సమర్థవంతంగా అమలు చేయాలని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 20 పాయింట్ ఫార్ములా అమలుపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, డీఆర్ఓ రాము నాయక్, సీపీఓ ఓబులేసు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం "విబిజి రామ్ జి (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్)" కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కొత్త విధానంలో లేబర్, మెటీరియల్, పరిపాలనా వ్యయాలను కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో భరిస్తుందన్నారు. దీని ద్వారా ఉపాధి హామీ పనిదినాలను 100 నుంచి 125 రోజుల వరకు పెంచడం జరుగుతుందని, ఇది మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడడంతో పాటు స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు దోహదపడుతుందన్నారు.వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో భాగంగా జననీ సురక్ష యోజన కింద గర్భిణీలకు అందుతున్న సేవలు, నగదు సహాయంపై వివరాలు తెలుసుకున్నారు. సున్నిపెంట ప్రాంతంలో గిరిజనుల సంఖ్య అధికంగా ఉండటంతో అక్కడి సీహెచ్సీలో గైనకాలజిస్టు నియామకానికి చర్యలు తీసుకుంటామని, ఈ అంశాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రితో చర్చిస్తామని తెలిపారు. విద్యా శాఖకు సంబంధించి పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధికి వివిధ దశల్లో మంజూరైన నిధులను మార్చి 31 నాటికి పూర్తిగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్ష ద్వారా జిల్లాలో 1.39 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద ఎస్సీ, బీసీ కాలనీల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, మూల జలాశయం నుంచి చివరి ఇంటి వరకు నీటి మ్యాపింగ్ సక్రమంగా నిర్వహించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.పీఎం సూర్య ఘర్ పథకంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు నమోదు కావడాన్ని అభినందిస్తూ, బ్యాంకర్లు లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మెప్మా మహిళా సంఘాల ద్వారా పథకంపై విస్తృత అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి హామీ పనుల ద్వారా ప్రతి గ్రామంలో ఉత్పాదక ఆస్తుల సృష్టిపై దృష్టి సారించాలని, కేటాయించిన బడ్జెట్‌ను మార్చి 31లోగా పూర్తిగా వినియోగించాలని డ్వామా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ కార్డులు, పీఎం సూర్య ఘర్ వంటి పథకాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్య శాఖకు సంబంధించి పూర్తిస్థాయి సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలని ఆదేశించారు. అలాగే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సంబంధిత అన్ని శాఖలతో సమన్వయం సాధిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో, సమర్థవంతంగా అందుతాయని కలెక్టర్ తెలిపారు.

# లేబర్ కాలనీకి రోడ్డు వేయండి



కౌన్సిలర్ లలితమ్మ,ఉషారాణ

ఆదోని పల్లె వెలుగు జనవరి 8

ఆదోని మున్సిపల్ కమిషనర్ కలిసి వినతి పత్రం సమర్పించిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, బిజెపి మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఉషారాణి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ ఆర్ లేబర్ కాలనీకి రోడ్డు వసతిలేక కాలనీ వాసులకు, మరియు హైస్కూల్, ఎలిమెంటరీ స్కూల్లలో రోజు దాదాపు వెయ్యిమంది వరకు ప్రయాణం చేస్తారని,అంత రద్దీ ఉన్న ఆలూరు హై వే రోడ్డు నుండి లేబర్ కాలనీకి వెళ్ళే అప్రోచ్ రోడ్డు సరిగా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు వికలాంగులు నడవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంతేకాకుండా రైల్వే బియ్యం గోడౌన్ నుండి, మార్కెట్ యార్డు గోడౌన్ కి బియ్యం తరలించే వాహనాలు వందల సంఖ్యలో తిరుగుతున్నాయని, అందువల్ల రెండు పెద్ద వంకల మధ్యలో ఉన్న రోడ్డు కి ఇరువైపుల ప్రహరీ గోడలేకపోవడం వల్ల స్కూల్ పిల్లలు సైకిళ్ళు అదుపుతప్పి వంకలోకి పడిపోతున్నారని లలితమ్మ, ఉషారాణి కమీషనర్ వివరించారు.వెంటనే స్పందించిన కమీషనర్ ఇది రోడ్లు భవనాల శాఖ పరిధిలోకి వస్తుందని తప్పకుండా మున్సిపాలిటీ తరుపున రోడ్లు భవనాల శాఖ వారికి తెలియజేస్తానని కమీషనర్ కృష్ణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో 31వ వార్డు కౌన్సిలర్ గొల్ల పద్మావతి,పట్టణ బిజెపి మహిళా కార్యదర్శి వినీతాగుప్త, మొదలైన వారు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, రహదారి భద్రత ,హెల్మెట్ వాడకం, మహిళల పై జరిగే నేరాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు









### -మహిళ భద్రతకు పటిష్ట చర్యలు...డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై , మహిళల పై జరిగే నేరాలు, రహదారి భద్రత ,హెల్మెట్ వాడకం, సైబర్ నేరాల గురించి పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. శక్తి టీం బృందాలు మహిళలకు, బాలికలకు పాఠశాల, కళాశాలలో విద్యార్థినిలకు శక్తి యాప్, గుడ్ టచ్ & బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ప్రేమ పేరుతో మోసాలు , మహిళలపై జరిగే నేరాల పై మరియు చట్టాల పై అవగాహన కల్పించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలలో శక్తి టీం బృందాలు జన సంచారం ఉన్న ప్రాంతాలతో పాటు, పలు పాఠశాలల్లో విద్యార్థులకు డయల్ 112, డయల్ 100,1098, 1930, శక్తి యాప్ , మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి" వాట్సాప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు.ఎక్కడైనా గంజాయి , డ్రగ్స్, మాదక ద్రవ్యాల సేవించడం చూసినా విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలని సూచించారు.

# ఘనం గా విద్యా, మేధా, ప్రతిభ పోటీలు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా, మేధా ప్రతిభా పోటీలు శ్రీ రామకృష్ణ పిజీ కళాశాలలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, కావున యువత వివేకానంద సందేశాలను స్ఫూర్తి గా తీసుకుని ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు.రామకృష్ణ విద్యా సంస్థ ల చైర్మన్ రామకృష్ణ రెడ్డి ప్రసంగిస్తూ యువతలో నైపుణ్యాభివృద్ధి, విజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఇటువంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత డ్రగ్స్, ఆల్కహాల్, పొగాకు, గుట్కా వంటి చెడు వ్యాసనాలకు ఆకర్షతులు కాకూడదని వాటివల్ల జాతి నిర్వీర్యం అవుతుందని, కావున దురవ్యాసనాలకు దూరం గా ఉండాలని పిలుపునిచ్చారు. సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ మై భారత్ పోర్టల్ లో ఉంచిన డ్రాఫ్ట్ నేషనల్ యూత్ పాలసీ ని పరిశీలించి యువత, మేధావులు, స్వచ్ఛంద సేవాసంస్థలు, యువజన సంఘాల సభ్యులు తమ సూచనలు, సలహాలు సెట్కూరు కార్యాలయ మెయిల్ ఐడి కు పంపాలని తెలిపారు.పోటీల విజేతలు వక్తృత్వం 1) డి.జయలక్ష్మి 2) డి.దివ్య 3) వై. వర్షిత వ్యాస రచన 1) వి.శ్రావణి, 2) బి.ప్రణతి 3) డి.కౌసర్ డిబేట్ 1) రేవతి ప్రణవ సాయి 2) తేజదీప్ కుమార్ 3) రవికిరణ్ క్విజ్ 1) ఉషారాణి గ్రూప్, 2) మైథిలి గ్రూప్ 3) అశ్విత గ్రూప్ లకు జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాలు బహుకరించడం జరిగినది.ఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి రాజు, బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లలిత, గణేష్ కమ్యూనిటీ ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ , మాజీ జెడ్పీ సభ్యురాలు నారాయణమ్మ , గణేష్ కమిటీ సభ్యులు శంకర్ , న్యాయవాది రామచంద్రుు జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

# ఆపదలో అండగా సీఎం సహాయనిధి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి







మహానంది, పల్లె వెలుగు

ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయనిధి నిలుస్తోందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన పద్మావతమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, బాలచంద్రు, మౌలీశ్వర్ రెడ్డిలకు మొత్తం రూ.2,36,107 లక్షలు, ఆర్ఎస్ గాజులపల్లెకు చెందిన లక్ష్మీదేవి రూ.30,028 వేలు, గాజులపల్లెకు చెందిన వీరన్న, రమేష్ లకు రూ.1,02,393, మొత్తం రూ.3,68,528 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సర్పంచ్ అస్లాం భాష, కూటమి నేతలు నల్లబోతుల మల్లికార్జున, పాశం శ్రీనివాసులు, తెదేపా నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డిల చొరవతో ఈ సాయం అందిందని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# కోటిపైన ప్రభుత్వ సొమ్మును కాజేసిన ప్రభుత్వఉద్యోగి అరెస్ట్



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 8,పల్లెవెలుగు

ప్రభుత్వ సొమ్మును నకిలీ జీతం బిల్లులతో అక్రమంగా తన సొంతఖాతా, సోదరి ఖాతాలకు బదిలీ చేసుకొని కోటి రూపాయలకు పైగా సొమ్మును స్వాహా చేసిన అహోబిలం పి.హెచ్.సి సీనియర్ అసిస్టెంట్ పటాన్ ఇంతియాజ్ అలీఖాన్ ను అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ముద్దాయినీ హాజరుపరిచిన అనంతరం ఆయన మాట్లాడుతూ అహోబిలం పీ హెచ్ సి లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ పటాన్ ఇంతియాజ్ అలీఖాన్ ఔట్సోర్సింగ్ వైద్య సిబ్బంది జీతాల బిల్లులకు సంబంధించి నకిలీ బిల్లులను సృష్టించి తన సొంతఖాతాకు మళ్లించారన్నారు. ఆడిట్ అధికారుల విచారణలో ఈ భాగోతం బయటపడడంతో జిల్లా ట్రెజరీ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఇంతియాజ్ అలీఖాన్ 2020 నుండి 2023 మధ్య కాలంలో అహోబిలం, నరసాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో నకిలీ జీతబిల్లులు సృష్టించి సుమారు రూ 1,0016,901/- లను అక్రమంగా డ్రా చేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎ 1 ముద్దాయి అయిన ఇంతియాజ్ అలీ ఖాన్ వద్దనుండి మెడికల్ ఆఫీసర్ల నకిలీ వేలిముద్రలను, ఎమ్ సీల్, ల్యాప్ టాప్ లను స్వాధీనం చేసుకొని అతనిని అరెస్ట్ చేయడం జరిగిందనీ, ఈ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ బివి రమణ, ఎస్సై వరప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఆహ్వాన పత్రిక



మంత్రాలయం పల్లె వెలుగు జనవరి 8

కర్నూలు జిల్లామంత్రాలయం మండలం రాంపురం శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం ఆహ్వానం పత్రికను శ్రీమఠం పీఠాధిపతికి సుభుదేంద్ర తీర్థులకు ,వైయస్సార్సీపి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై సీతారామిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పి సర్పంచు భీమన్న, విశ్వనాథ్ రెడ్డి, బూదూరు లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల మండల కేంద్రంలో పలు ఎరువుల దుకాణాలపై మండల వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు, తహసీల్దార్ శ్రీనివాసులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.బైసాని ట్రేడర్స్, సంజీవరెడ్డి ఏజెన్సీస్, మారుతీ ట్రేడింగ్ కంపెనీల్లో స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, రసీదులు, బయో ఉత్పత్తుల అనుమతి పత్రాలు, యూరియా నిల్వలు, రోజువారీ అమ్మకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ యూరియా వివరాలను ప్రతిరోజూ బోర్డుపై ప్రదర్శించాలని, ఎంఆర్‌పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతించిన ఎరువులనే విక్రయించాలని, బయో ఉత్పత్తులకు సంబంధించిన ధృవపత్రాలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎఫ్‌సీఓ1985 చట్టం ప్రకారం చర్యలు తప్పవని తెలిపారు.

# సామాజిక సేవా అభివృద్ధిలో రెవ. ఫాదర్ తోట జోసెఫ్













కర్నూలు పల్లెవెలుగు ,డిసెంబర్ 08:

మాదేపల్లి గ్రామంలోని క్రీ.శే. తోట పాస్కాలి, తోట లీల్లి అను దంపతులకు తోట వంశపు మట్టిలో మాణిక్యంలో ఈ లోకం నికి పరిచయం చేసినటువంటి పుణ్య తల్లిదండ్రులు.

**-బాల్యం:పేరు:**

తోట జోసఫ్‌ఫాదర్ జోసఫ్ 1974 వ సంవత్సరంలో జూన్ 8వ తేదీన మాదే పల్లి గ్రామంలోని జన్మించారు.లి 1980 నుండి 1985 వ సంవత్సరం వరకు విద్యాభ్యాసం మాదేపల్లిలోని ఐ సి ఎం స్కూల్లో చదివాడు.లి 1986 నుండి 1990వ సంవత్సరం వరకు సెయింట్ క్షేవియర్ హై స్కూల్లో విద్యను అభ్యసించాడు.లి ఆ తర్వాత విద్యాభ్యాసం అనంతరం దైవానుగ్రహం పొంది దైవ పిలుపు అందుకని 1991 వ సంవత్సరంలో నిడదవోలు సెమినరీలో తన గురువు తర్ఫీదును మొదలుపెట్టాడు.

**-క్రీస్తు సారధిగా..**

ఫాదర్ తోట జోసఫ్ క్రీస్తు సారధిగా 2002వ సంవత్సరంలో నడిపల్లి ఏలూరు జిల్లాలో గురుపట్టాభిషేకం పొంది అభిశక్తులయ్యారు. ఆయన స్వర్గీయ డాక్టర్ గోరంట్ల జ్వానేష్ తండ్రి మార్గంలో ఆధ్యాత్మికంగా అడుగులు వేశారు. మొట్టమొదటిగా ఎమ్మిగనూరు విచారణ గురువుగా నియమితులై ఇక్కడ ఎన్నో కార్యక్రమాలు బాధ్యతాయుతంగా పిల్లల చదువు కోసం బోర్డింగ్ హోం కట్టించారు.వారి బాగోగులు చూసుకుంటూ ఉండేవారు.ఆ తర్వాత అనంతపురం కార్మెల్ మాత దేవాలయం నందు సేవలు అందించారు.

**-విదేశాలలో సువార్త ప్రకటన:**

దేశ విదేశాలను దాటి సువార్త నిమిత్తమై సుదీర్ఘ ప్రయాణం చేసి అలు పెరగని సేవకునిగా పది సంవత్సరాలు జర్మనీ దేశంలో ని ఆదేశాస్థులకు సేవలు అందించారు. తిరిగి తన స్వదేశంలో అడుగుపెట్టి కర్నూలు మేత్రాసనంలోని మంచాలకట్ట గ్రామమునకు 2023వ సంవత్సరంలో అడుగుపెట్టి మంచాలకట్ట గ్రామమునకు ఒక వరముల, ఒక దీక్షుచిలాగా ఎనలేని సేవలందించి డయాసిస్ లో మంచి పేరు తెచ్చుకొని గ్రామ ప్రజల హృదయ లను గెలుచుకున్నారు. ఆతరువాత కేడిఎస్ఎస్ డైరెక్టర్ గా ఎన్నిక అయి ఎన్నో గొప్ప కార్యములు చేస్తూ ఉన్నారు.

**-ఎనలేని సేవలు మరపురాని ఘడియలు:**

ఫాదర్ జోసఫ్ ఏక్కడ పనిచేసిన సంఘాలలో సంఘస్తులు, చిన్నపిల్లలను, వృద్ధులను మహిళలను వారి జీవితాలను చదివి వారిని ఆధ్యాత్మికంగా బైబుల్ జ్ఞానంతో దేవుని మార్గంలో వారు నడవాలని ప్రార్థన రూపంలో నడిపిస్తారు. ఫాదర్ తోట జోసెఫ్ ఆలా విశ్వాసులను ముందుకు నడిపిస్తూ తన సొంత నిధులతో గ్రామ పిల్లలకు ఎండాకాలం సెలవులలో భోజన సదుపాయంతో ఇంగ్లీష్ ప్రార్థనలు మ్యూజిక్ క్లాసులు నిర్వహిస్తూ ఉండే వారు.

**-క్రైస్తవ కుటుంబాలకు ఆర్థిక సహాయం:**

ఫాదర్ తోట జోసెఫ్ ఏ విచారణలలో పనిచేసిన అక్కడ ఉన్నటువంటి క్రైస్తవ కుటుంబాలను సందర్శించి వారి జీవితాలు మెరుగుపడేలా తనదైన శైలిలో వందల కుటుంబాలకు ఆర్థికంగా వెసలు బాటు కల్పించారు.లి డయాసిస్ సాంఘిక సేవా సంస్థ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఉన్నారు.లి గూడు లేని వారికి పైకప్పులు వేపించారు.లి అలాగే పేదరిక నిర్మూలన లో ఉన్న క్రైస్తవ కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించారు.లి ఎంతోమంది మహిళలకు జీవనోపాధి నైపుణ్యభివృద్ధికి తొడ్పాటుగా వారి కాళ్ళ మీద వారు నిలబడాలని తపనతో కుట్టు మిషన్ 6 నెలల పాటు ట్రైనింగ్ ఇప్పిస్తూ సర్టిఫికెట్ ఇస్తూ ఉంటారు.లి కొన్ని గ్రామా కేంద్రాలలో ఉప్పాలదడియా, దీన్నే దేవరపాడు,కేతావరం మంచాలకట్ట, బనగానపల్లె,వంటి సెంటర్లలో కుట్టు మిషన్ నైపుణ్య సెంటర్లు ప్రారంభిస్తూ శిక్షణ ఇప్పిస్తూ ఉంటారు.లి వందల మందికి కుట్టు మిషన్లు మహాఘన డాక్టర్ గోరంట్ల జ్వానేష్ తండ్రి చేతుల మీదుగా ఇప్పించారు.లి ఈ గ్రామ కేంద్ర సెంటర్లను ఫాదర్ లహస్రయా, ఫాదర్ చిన్నప్పరెడ్డి,ఫాదర్ మధు, కేడిఎస్ఎస్ బృందం, దానమయ్య, కోల్పిన్ ఇండియా కోఆర్డినేటర్ మేరీ సహాయలతో ముందుకేల్తూ ఉంటారు.లి జీవన నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటుగా కుమ్మరి పని, వెదురు బట్టలు తయారీ,బ్లాక్ స్మిత్, బ్యూటీషియన్ కోర్సులు శిక్షణ కార్యక్రమాలు చేపడుతుంటారు.

**-విద్యకు తోడ్పాటుగా..**

డయాసిస్ సాంఘిక సేవా సంస్థ ద్వారా ఫాదర్ జోసఫ్ తనదైన శైలిలో ఎంతోమంది విద్యను అభ్యసించడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిసి కొంతమంది పిల్లలకు ప్రతి సంవత్సరం నోట్ బుక్స్ వారికి కావలసిన ఫీజులు సాంఘిక సేవా సంస్థ ద్వారా స్పాన్సర్షిప్లు లు, చేస్తూ ఉంటారు.అలాగే పండగలకు దుస్తులు, బెడ్ షీట్స్ అందజేస్తూ ఉంటారు.అభివృద్ధి బాట..:ఫాదర్ జోసఫ్ తోట ఏ విచారణలో పనిచేసిన అది చరిత్ర నే.ఎందుకంటే అక్కడ ఏ లోపం ఉన్న అది చేసేయాలన్నా తపన ఆయనది. దేవాలయలలో కుర్చీలు, టేబుల్స్, ఫ్లోరింగ్స్, పూల మొక్కలు నాటడం, ఏర్పాటు చేస్తూ ఉంటారు. దేవాలయాలకు కాంపౌండ్స్, మినరల్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడం వంట గదులు, బాత్రూం ఏర్పాట్లు మౌలిక సదుపాయాలను సమకూరుస్తూ ఈ కార్యక్రమాలు ఊహకందని అద్భుతాలు చేస్తూ అందరి హృదయాలలో తన పేరును లిఖించబడ్డారు. ఆయన ఎక్కడ పనిచేసిన ఆయనను వద్దనుకునే వాళ్ళు ఎవరు ఉండరు. అందరూ ఇష్టపడే ఆరాధ్య దైవం ఆయనే ఫాదర్ తోట జోసఫ్,ఆయన ఆలు పెరగని సేవ 50 సంవత్సరాల నుండి కొనసాగిస్తూ అందరి హృదయాలను గెలుచుకుంటూ ఉంటారు.

# అనుమతి లేకుండా బ్యానర్లు అతికిస్తే చర్యలు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్‌లి**
**ప్రకటన ఏజెన్సీలు లైసెన్స్ తీసుకోవాలి మొండి**
**బకాయిలను త్వరితగతిన చెల్లించాలి**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని కూడళ్ళు, రహదారులు, గోడలు ఇతరత్రా ప్రదేశాల్లో అనుమతి లేకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, డిజిటల్ హోర్డింగులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ప్రకటన ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన 253వ జీవో మార్గదర్శకాలను కమిషనర్ వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పర్యావరణ, సుందరీకరణనల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తీసుకుంటున్న చర్యలకు అందరూ సహకరించాలని కోరారు. ఇకపై సాధారణ, డిజిటల్ హోర్డింగుల ఏర్పాటు చేసే వ్యక్తులు, సంస్థలు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాటు తాత్కాలిక లైసెన్స్ కోసం రూ.20 వేలు, శాశ్వత లైసెన్స్‌కు రూ.60 వేలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తాత్కాలిక లైసెన్స్ కలిగిన సంస్థలు/వ్యక్తులు 10 హోర్డింగులు, శాశ్వత లైసెన్స్ తీసుకున్న వ్యక్తులు/సంస్థలు అపరిమిత హోర్డింగులు ఏర్పాటు చేసుకోవచ్చని, లైసెన్స్ ప్రక్రియ తర్వాత ప్రతి హోర్డింగ్‌కి ప్రతి ఏటా ప్రత్యేక ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ గోడలపై పెయింటింగ్‌ను అనుమతితో పాటు కార్పొరేషన్ ఇచ్చే మార్గదర్శకాలకు లోబడి వేయాలని పేర్కొన్నారు.నగర సుందరీకరణ, పర్యావరణాన్ని దృష్టిలో ఎక్కడబడితే అక్కడ బ్యానర్లు, పోస్టర్లు అతికిస్తే రూ.30 వేల వరకు జరిమానాతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రింటింగ్ సంస్థలు అనుమతి కలిగిన సంస్థలు, వ్యక్తులకే బ్యానర్లు ప్రింట్ ఇస్తారని తెలిపారు. ప్రకటన ఏజెన్సీలు చర్యలు తీసుకునేంత వరకు వేచి ఉండకుండా వెంటనే బకాయిలను చెల్లించాలని సూచించారు.కార్యక్రమంలో డిసిపి వెంకటరమణ, ఎస్ఐ తిమ్మయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇంస్పెక్టర్ దివాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జాలమంచి గ్రామంలో నూతన చర్చి ప్రారంభం

**ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమాపతి నాయుడు**

ఆదోని వెలుగు జనవరి 8

జాలమంచి గ్రామంలో నూతనంగా ప్రారంభమైన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, టిడిపి నాయకుడు రంగస్వామి నాయుడు మతసామరస్యం, సామాజిక సమానత్వమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అని అన్నారు.





పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శుక్రవారం 08-01-2026

# శక్తియాప్‌పై మహిళలకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో ఏఎస్పి మంద జావలి ఆల్ఫోస్ మేడం వారి ఆదేశాల మేరకు శక్తిటీమ్ సిబ్బంది యాప్‌పై మహిళలు, విద్యార్థులకు అవగాహన గడివేముల లోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తియాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో మహిళలు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు అవగాహన కల్పించాయి. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100, 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవ చ్చునన్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు.జూ విద్యార్థులకు చిన్న వయసులో అనగా బాల్య వివాహం చేయడంనేరం, అమ్మాయికి 18 సంవత్సరాలు నిండి ఉండాలి అబ్బాయికి 21 సంవత్సరము నిండి ఉండాలి అలా లేనిచో బాల్య వివాహం జరిపించిన వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం విధించే శిక్షలను కచ్చితంగా అనుభవించాల్సి ఉంటుంది కనుక వాటి వలన కలిగే అనర్థాల వలన విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ వెంకటేశ్వర్లు రఫీ గడివేముల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అమ్మాయిలకు శక్తి ఆప్ గురించి మరియు బాల్యవివాహాలు వన్ షాప్ సెంటర్ మరియు 112 కాల్ గురించి అవగాహన సదస్సు నిర్వహించడమైనది.

# మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ



**మహానంది, పల్లె వెలుగు**

మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప గురువారం తనిఖీ చేశారు. ఇటీవల విద్యార్థి విజయ్ కు అనుపకడ్డి తలలో కుచ్చుకోవడంతో తీవ్రంగా గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదం ఎలా జరిగిందో అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహం, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ..అధికారుల నిర్లక్ష్యంతోనే విజయ్ అనే విద్యార్థి తీవ్రంగా గాయపడడానికి కారణం అన్నారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన భద్రతా ఏర్పాట్లు, నాణ్యమైన ఆహారం అందేలా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి అలసత్వం చూపిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే, ఏపీ ఎస్టీ కమిషన్ నేరుగా జోక్యం చేసుకొని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప , జిల్లా అధ్యక్షులు రామరాజు, సుగాలెక్కులు పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుండాల నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# అది ఎవరు చేయించారో నాకు తెలుసు

## పార్టీలకతీతంగా అభివృద్ధి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 8:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో వారం రోజుల కిందట జరిగిన సంఘటన ఎవరు చేయించారో నాకు తెలుసు అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను పంపిచేసిన ఎమ్మెల్యే బుడ్డా అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏ కోడూరు గ్రామంలో వారం రోజుల కిందట పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగినప్పుడు ఒక మహిళ నా దగ్గరికి వచ్చి సీఎంఆర్ ఎఫ్ చెయ్యను అన్నారంట, నా ఫైలు చూడలేదు నా కొడుకు ఇంటికి వస్తే పలకరియ్యలేదు అంటూ వ్యాఖ్యలు చేసిందన్నారు. అది ఎవరు చేయించారో నాకు తెలుసు, ఎందుకంటే వాళ్ల పేరు చెబితే వాళ్ళు దరిద్రం అయిపోతారు బదనాం అయిపోతారు అంటూ వ్యాఖ్యానించారు. ఇది మంచి పద్ధతి కాదంటూ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మనసుతో ఈ కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు. ఒకసారి ఆమెకు నెల కిందట ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కు ఇవ్వడం జరిగింది అన్నారు. నెల కిందట ఒకసారి చెక్కు ఇచ్చినా తర్వాత మూడు సంవత్సరాల వరకు మరోసారి చెక్కు ఇవ్వడానికి అవకాశం లేదన్నారు. అయినా ఈ విషయంలో ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేసుకొని ఆ కుటుంబం మరి ఇబ్బందులు ఉంటే రెండు సంవత్సరాల తర్వాత నిధులు మంజూరు చేయించి ఉండేవాడిని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుకు ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నాయని చెప్పారు. అది అర్థం చేసుకోకుండా ఎవరో చెప్పిన మాటలు విని తనను మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు విషయంలో ఉన్న మార్గదర్శకాలను గురించి ఆరోజు ఆ మహిళకు చెప్పడం జరిగిందని అన్నారు. అర్థం చేసుకోలేని వాళ్లకు మనం ఏమి చెప్పలేమన్నారు అది చేయించిన వాళ్లంతా అర్థం చేసుకోవాలని అన్నారు. ఎందుకంటే వారు కూడా రాజకీయంగా మంచి స్థానాల్లో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరుకై తెలుగుదేశం పార్టీ వారే కాకుండా వైయస్సార్,బిజెపి,సిపిఎంతో పాటు రకరకాల పార్టీలకు సంబంధం లేని వారు కూడా తన దగ్గరికి వస్తే అందరికీ సాయం చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి గారు నిధులు ఇస్తున్నారు కాబట్టి అవి తెచ్చి పేదలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడూ కూడా ఇలాంటి సంఘటనను తాను ఎదుర్కోలేదని అన్నారు అయినా ఇటువంటి వాటికి బెదరను, భయపడను అని బుడ్డా పేర్కొన్నారు. నియోజకవర్గం కాదు, జిల్లా కాదు, ఉమ్మడి జిల్లా కాదు, ముఖ్యమంత్రి కార్యాలయానికి నా నియోజకవర్గానికి సంబంధించి ఎన్ని ఫైళ్లు వెళ్తున్నాయో, ఎన్ని క్లియర్ అవుతున్నాయో నాకు తెలుసు అన్నారు. నియోజకవర్గంలో నేను నిస్వార్థంగా సేవ చేస్తున్నాన ని ఎలాంటి కమిషన్లకు ప్రలోభ పడి పనిచేయడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కూడా నియోజకవర్గానికి 22 కోట్లు తేవడం జరిగిందన్నారు అభివృద్ధి విషయంలో జిల్లాలో శ్రీశైలం నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉందన్నారు. నిస్వార్ధంగా సేవ చేస్తున్నప్పుడు అనవసరంగా కొంతమంది అమాయక ప్రజలను రెచ్చగొట్టి మా మీదికి పంపిస్తే ఏమి కాదన్నారు. అందరూ కాదు, కొంతమంది మీడియా మిత్రులు చిన్న విషయాలను భూతద్దంలో చూపి రాద్ధాంతాలను సృష్టించడం పట్ల ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ బై రెడ్డి శబరి

**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (జనవరి 8):-**



బేతంచెర్ల మండలం గోరుమానుకొండ గ్రామ సమీపంలో ఉన్న ఎం జె పి ఏ పి బి సి డబ్ల్యూ ఆర్ స్కూల్ & జూనియర్ కాలేజి ( బాయ్స్ )ను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి గురువారం ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాల గదులు, ఉపాధ్యాయుల బోధన తీరు, రికార్డులు, మెస్సు, పాఠశాల పరిసర ప్రాంతాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ... కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరును తెచ్చుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రావ్, అధ్యాపకులు దేవేంద్ర కుమార్, భారతి, విజయ వాణి, సౌజన్య ఉపాధ్యాయు గుప్తా, రేష్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.?

# నంద్యాల జిల్లాలో ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ లక్ష్మీ రెడ్డి విస్తృత తనిఖీలు







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీ రెడ్డి నంద్యాల జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నందికొట్కూరు, జూపాడుబంగ్లా మరియు ఆత్మకూరు మండలాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలు, జడ్పీ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్స్), ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, ఫెయిర్ ప్రైస్ షాపులు (ఎఫ్‌పీ షాపులు), కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలు, అలాగే ఆత్మకూరు మండలంలోని కొత్తలచెరువు గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ముచ్చుమర్రి జడ్పీ పాఠశాలలో వంట నిర్వాహకులు భోజనం సరిగా తయారు చేయడంలేదని గుర్తించిన ఫుడ్ కమిషన్ సభ్యులు, సంబంధిత హెడ్‌మాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి రోజూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే భోజనం అందించాలని వంట నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. కొట్టాల చెరువు గిరిజన ఆశ్రమ పాఠశాలలో వంట సరుకుల నాణ్యత లోపంగా ఉన్నట్లు గుర్తించి, సంబంధిత హెడ్‌మాస్టర్‌కు హెచ్చరిక జారీ చేశారు. సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లతో మాట్లాడి, నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ సభ్యులతో పాటు జిల్లా సివిల్ సప్లయ్ అధికారి జె. రవి బాబు, సివిల్ సప్లయ్ మేనేజర్ అశ్వత్ నాయక్, ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటక రాముడు, లీగల్ మెట్రాలజీ అధికారులు మరియు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.



**పల్లె వెలుగు బేతంచర్ల ప్రతినిధి :-**

బేతంచర్ల మండలం లో ని ఆర్ ఎస్ రంగాపురం గ్రామం నందు రేపు అనగా 9.1.2026 వ తేదీన కంది కొనుగోలు కార్యక్రమం మొదలవు చున్నది కావున బేతంచర్ల మండలం లో కంది వేసిన రైతులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. విజయ్ కుమార్ రెడ్డి ప్రకటన లొ తెలిపారు.. మొత్తం బేతంచర్ల మండలం లో కంది పంట 24,000(ఇరవై నాలుగు వేల ఎకరాల) లో పంట సాగు చేయడం జరిగింది. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు కందులు కొనుగోలు చేస్తామని అలాగే 1క్వింటాల్ కంది కి మద్దతు ధర 8000/- అని ప్రభుత్వంకొనుగోలు చేస్తుందనితెలిపారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
డీఐజీ, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారు. మద్యం తాగి వాహనం నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపే డ్రైవర్ల వల్ల సంభవించే ప్రమాదాలను నిరోధించేందుకు ఈ తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. అనుమానాస్పద వాహనాలను ఆపి బ్రీత్ అనలైజర్‌తో చెక్ చేస్తున్నారు. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.



## దోమల నివారణకు చర్యలు



**మహానంది, పల్లె వెలుగు**
భక్తులకు ఇబ్బందులు కలగకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి మహానంది దేవస్థానంలోని ఆలయ పరిసరాల ప్రాంతాల్లో అధికారులు ఫాగింగ్ చేయించారు. మహానంది పుణ్యక్షేత్రంలో స్వామి అమ్మవార్ల దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం, వారి ఆరోగ్య పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈవో శ్రీనివాసరెడ్డి దోమల నివారణకు చర్యలు తీసుకోవడంలో భక్తులు, మండలంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## మహర్షి పాఠశాలలో సంక్రాంతి శోభ



**పోరుమామిళ్ల, జనవరి 08( పల్లె వెలుగు)**
పట్టణంలోని శ్రీ మహర్షి పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల యాజమాన్యం గురుమోహన్, భాస్కర్, ప్రధానో పాధ్యాయులు బాల ఓబయ్య ఆధ్వర్యంలో సాంప్రదాయబద్దంగా నిర్వహించబడ్డాయి.విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయ వస్త్రాలు ధరించి పండుగ ప్రాముఖ్యతను చాటారు. బోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ముగ్గుల పోటీలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల వాతావరణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మన సాంప్రదాయాలపై మరింతగా అవగాహన పెంచే ప్రయత్నం చేయడం జరిగిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# గ్రామసభే గ్రామ పాలనకు పునాది

**గ్రామసభ ప్రాముఖ్యతను వివరించిన పోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య**

**పోరుమామిళ్ల: జనవరి 8 (పల్లె వెలుగు )**
గ్రామ స్థాయి ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా గ్రామసభ నిలుస్తుందని, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెరగాలంటే గ్రామసభలు చురుకుగా నిర్వహించాల్సిందేనని పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య అన్నారు. గ్రామసభ అంటే కేవలం ఒక అధికారిక సమావేశం కాదని, అది ప్రజల స్వరం నేరుగా పాలనకు చేరే వేదిక అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు గ్రామసభలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న విషయాన్ని శీలంశెట్టి లక్ష్మయ్య గుర్తు చేశారు. "పాలన గ్రామం నుంచే ప్రారంభం కావాలన్నదే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆలోచన. ప్రజల సమస్యలు నేరుగా గ్రామసభలోనే వినిపించి, అక్కడే పరిష్కార దిశగా చర్చ జరగాలని ఆయన పదే పదే చెబుతూ ఉంటారు" అని ఆయన అన్నారు.గ్రామపంచాయతీ పరిధిలో నివసించే ప్రతి అర్హ ఓటరు నేరుగా పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలు వెల్లడించే అత్యున్నత ప్రజా వేదికే గ్రామసభ అని ఆయన తెలిపారు. "ప్రజలు ప్రశ్నించాలి, అధికారులు సమాధానం చెప్పాలి. ఇదే ప్రజాస్వామ్యానికి అసలైన రూపం. ఈ ఆలోచనకు పవన్ కళ్యాణ్ పాలనా దృక్పథం పూర్తిగా అనుగుణంగా ఉంది" అని శీలంశెట్టి లక్ష్మయ్య పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామసభలను సంవత్సరంలో కనీసం నాలుగు సార్లు నిర్వహించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. గణతంత్ర దినోత్సవం, కార్మిక దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి రోజుల్లో గ్రామసభలు తప్పనిసరిగా జరగాలని చెప్పారు. "గ్రామసభలు కాగితాలకే పరిమితం కాకుండా, నిజమైన చర్చకు వేదిక కావాలన్నదే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయం" అని ఆయన రాజకీయంగా స్పష్టం చేశారు.గ్రామసభకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఓటరు సభ్యుడేనని, ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగే గ్రామసభల్లో ప్రజల మాటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు బాధ్యతతో స్పందించాలని అన్నారు. "ప్రజలతో నేరుగా మాట్లాడే పాలన రావాలన్నదే పవన్ కళ్యాణ్ రాజకీయ లక్ష్యం" అని ఆయన వ్యాఖ్యానించారు.గ్రామసభల్లో త్రాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, రోడ్లు, డ్రైనేజీ, ఉపాధి హామీ పథకం, పింఛన్లు, రేషన్, గృహ పథకాలు వంటి అంశాలపై చర్చ జరగాలని తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ ఆదాయంవ్యయాల వివరాలు ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. "ప్రజాధనం ఎలా ఖర్చవుతుందో ప్రజలకే




తెలియాలన్న ఆలోచన కూడా పవన్ కళ్యాణ్ పాలనా విధానంలో కీలకం" అని శీలంశెట్టి లక్ష్మయ్య అన్నారు.ప్రత్యేక తేదీల్లో జరిగే గ్రామసభల్లో నిర్దిష్ట అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జనవరి 26న అభివృద్ధి ప్రణాళికలు, మే 1న ఉపాధి పనులు, ఆగస్టు 15న సంక్షేమ పథకాల సమీక్ష, అక్టోబర్ 2న పారిశుధ్యం, సామాజిక తనిఖీ అంశాలపై చర్చ జరగాలని వివరించారు. "ఇలాంటి వ్యవస్థాత్మక గ్రామసభల ద్వారానే బలమైన గ్రామ పాలన సాధ్యమవుతుంది" అని అన్నారు.మొత్తంగా గ్రామసభ ప్రజల చేతుల్లో పాలనను ఉంచే శక్తివంతమైన వేదిక అని శీలంశెట్టి లక్ష్మయ్య పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పేలా, ప్రజలు మాట్లాడితే పాలన మారుతుందని, గ్రామసభలు సజీవంగా మారితే గ్రామాల భవిష్యత్తు కూడా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# అడవి పందుల కోసం కరెంటు పెట్టి ప్రజల ప్రాణాలకు హాని కలిగించిన ఎడల చర్యలు తప్పవు.వెంకటేశ్వరరావులి

**పల్లె వెలుగు బేతంచెర్ల (జనవరి 8):-**
ఈనెల జనవరి మూడో తారీఖున రాత్రి రహిమాన్ పురం గ్రామానికి చెందిన ఏడు మంది వ్యక్తులు గ్రామ పొలాలలో కుందేళ్ళ వేటకు రాగా కొంతమంది అడవి పందుల వేటగాళ్లు పందులను వేటాడటానికి పెట్టిన కరెంటు తగిలి రహిమాన్ పురం గ్రామానికి చెందిన బద్దెల పెద్దయ్య అను వ్యక్తి మృతి చెందడం జరిగింది. బద్దెల సుమంత్ ఫిర్యాదుతో సిఐ డి. వెంకటేశ్వరరావు కేసు నమోదు చేయడం జరిగింది. మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టడం జరిగింది. కేసు విచారణలో తాలూరి లింగేశ్వరుడు, శిరన్న గారి ఎల్లయ్య, జింక రామాంజనేయులు,సంజన్న, అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి. ఈ దినము అనగా 08 01 2026 వ తేదీన బెతంచెర్ల సిఐ డి. వెంకటేశ్వరరావు రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు ముద్దాయిలను ముచ్చట్ల మల్లికార్జున స్వామి గుడి వెనక ఉన్న కోనేటి వెనక అరెస్టు చేసి వారి వద్ద నుండి అడవి పందులను వేటాడడానికి ఉపయోగించే నాలుగు కట్టల జి ఐ వైర్ ను, 52 చిన్న కర్రలను, మూడు వెదురు కట్టెలను సీజ్ చేసే కోర్టుకు పంపడం జరిగింది. సిఐ డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బేతంచెర్ల టౌన్ మరియు మండలంలో అడవి పందుల కోసం కుందేళ్ళ కొరకు కరెంటును పెట్టిన యెడల ప్రజల ప్రాణాలకు



హాని కలిగించిన ఎడల 105 బి ఎన్ ఎస్ మేరకు కేసులు పెట్టి అట్టి వ్యక్తులను జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి పోలే అశోక్

**వెల్దండ జనవరి 08 పల్లె వెలుగు దినపత్రిక:**
సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతి ద్వారా కమిటీలను నియమించాలని ఆలోచనలు విరమించుకొని, ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు పోలే అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. నామినేటెడ్ పద్ధతి వలన సహకార సంఘాలు నిర్వీర్యం చెందుతాయని, సహకార వ్యవస్థకే ప్రమాదం ఏర్పడుతుందని, రైతులకు సంబంధం లేని వారు కమిటీలలోకి వచ్చి రైతన్నకి తీవ్ర నష్టం జరుగుతుందని, దీనివల్ల చిన్న కారు రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. రైతులకు పెట్టుబడికి ఉపయోగపడే రైతు భరోసా నేటికీ విడుదల కానందున రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యాసంగికి రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఎర్రవల్లి సమస్యపై కలెక్టర్ తో మాజీ ఎంపీపీ భేటీ

**వెల్దండ జనవరి 08 పల్లె వెలుగు దినపత్రిక:-**
ఉమ్మడి మండలంలోని ఎర్రవల్లి- గోకారం రిజర్వాయర్లో ఎర్రవల్లి గ్రామం, ఎర్రవల్లి తండాలు గురి కాకుండా కాపాడాలని కోరుతూ.. వెల్దండ మండల మాజీ ఎంపీపీ సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కుమార్ ను



కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ విషయంపై నీది వరకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి,ఎంపీ ,ఎమ్మెల్యే, సంబంధిత అధికారులను కలిశామని, వారు ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని, కాబట్టి కలెక్టర్ కూడా.. పునరావాసం, పునర్నిర్మాణం పై తదుపరి చర్యలు చేపట్ట వద్దని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి గ్రామస్తులు, భూ నిర్వాసితులు నాగయ్య, ఏ కుల పర్వతాలు, ఏకుల ప్రకాష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 13 మంది అధికారులపై ఏసీబీ కేసులు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**జనవరి 08 పల్లె వెలుగు దినపత్రిక:**
ఈ కేసుల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తును కొనసాగించేందుకు సర్వోన్నత న్యాయస్థానం పచ్చజెండా ఊపింది. ఈ కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం కొట్టి వేసింది. వివాదం నేపథ్యం




ఇదే..2016-2020 మధ్య కాలంలో పలువురు ప్రభుత్వ అధికారులపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలతో ఏసీబీ కేసులు నమోదు చేసింది. విజయవాడలోని సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) ద్వారా ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అయితే, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే నాటికి సీఐయూను అధికారికంగా పోలీస్ స్టేషన్‌గా నోటిఫై చేయలేదని, కాబట్టి ఆ కేసులకు చట్టబద్ధత లేదని నిందిత అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ వాదనతో ఏకీభవించిన హైకోర్టు, ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసింది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శుక్రవారం 08-01-2026

# ప్రజల ఆశలే ప్రభుత్వ అజెండా

**- సంక్షేమం అభివృద్ధి రెండూ సమానమే : సీఎం రేవంత్ రెడ్డి**

**- కార్యకర్తల శ్రమతోనే ప్రజాప్రభుత్వం ఏర్పడింది**



జనవరి 08, పల్లె వెలుగు

తెలంగాణలో ప్రజల ఆకాంక్షల మేరకు పాలన సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకుని, వాటికి పరిష్కారాలు చూపడమే ప్రజాప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని వెల్లడించారు.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ విధానమని సీఎం వివరించారు. ఒకవైపు సంక్షేమ పథకాల ద్వారా పేదలకు భరోసా ఇస్తూనే, మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి తీవ్రంగా విమర్శించారు. మహాత్మాగాంధీ ఆశయాలతో ప్రారంభమైన ఈ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నాలు పేదలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ఈ పథకాన్ని యదాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. పేదల హక్కుల కోసం అవసరమైతే పోరాటాలు చేయడానికైనా రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కార్యకర్తల పాత్ర అనన్యసాధారణమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యకర్తల కష్టం, అంకితభావం వల్లనే ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, ఇప్పుడు అదే కార్యకర్తలను బలోపేతం చేయాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందని అన్నారు. గల్లీ గల్లీ కాదు, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడే రాజకీయమే కాంగ్రెస్ శక్తి అని స్పష్టం చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగితేనే రాజకీయాల్లో స్థిరమైన విశ్వాసం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రజల ప్రభుత్వంగా ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలన సాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మేడారం మహా జాతరకు మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం

**- కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రులు**

**- సంప్రదాయబద్ధంగా జాతర రాజకీయాలకు అతీతంగా ఆహ్వానం**



జనవరి 08, పల్లె వెలుగు

ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావును హాజరుకావాల్సిందిగా రాష్ట్ర మంత్రులు ఆహ్వానించారు. మేడారం జాతర ఆహ్వాన పత్రికతో పాటు తల్లుల బంగారం, బట్టలను కేసీఆర్ దంపతులకు బహుకరిస్తూ సంప్రదాయబద్ధంగా ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు తానే స్వయంగా మేడారం జాతర ఆహ్వానం అందజేశానని తెలిపారు. అయితే ఆ సమయంలో కేసీఆర్‌ను వ్యక్తిగతంగా కలుసుకునే అవకాశం రాలేదని, అందుకే ప్రత్యేకంగా ఆయన నివాసానికి వచ్చి ఆహ్వానించామని వెల్లడించారు.మేడారం జాతర సంప్రదాయబద్ధంగా, రాష్ట్ర పండుగగా ఎన్నో ఏళుగా నిర్వహించుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఆదివాసీ బిడ్డలుగా పుట్టిన సమ్మక్క సారలమ్మల జాతర ప్రపంచంలోనే అతి పెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా అందరి కోరిన కోరికలు తీర్చే తల్లులు సమ్మక్క సారలమ్మలని అన్నారు.మేడారం మహా జాతరకు కేసీఆర్‌తో పాటు ఆయన సతీమణి శోభమ్మను కూడా రావాల్సిందిగా ఆహ్వానించామని మంత్రి తెలిపారు. తల్లుల బంగారం, బట్టలను కేసీఆర్ దంపతులకు బహుకరించి ఆహ్వానం అందజేశామని, దీనిని వారు ఆత్మీయంగా స్వీకరించారని చెప్పారు. కేసీఆర్ నివాసానికి వెళ్లిన తమకు ఆయన తరఫున చీరలు బహుకరించటం ఆనందంగా ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.ఈ సమయంలో రాజకీయాలు మాట్లాడుకునే సందర్భం కాదని, ఇది పూర్తిగా ఒక ఆధ్యాత్మిక, సంప్రదాయ కార్యక్రమమని మంత్రి స్పష్టం చేశారు. ఆడబిడ్డలుగా తాము కేసీఆర్‌ను మేడారం జాతరకు ఆహ్వానించామని, ఆయన కూడా సానుకూలంగా స్పందించి జాతరకు వస్తానని చెప్పారని వెల్లడించారు.ఈ భేటీలో మంత్రులతో పాటు ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆకాంక్ష రెడ్డి కూడా కేసీఆర్‌ను కలిసి మేడారం మహా జాతర ఆహ్వానాన్ని అందజేశారు. ఈ ఆహ్వానం రాజకీయాలకు అతీతంగా, రాష్ట్ర సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిందని నేతలు పేర్కొన్నారు.

# జాతీయ రహదారిపై భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె నరసింహ



జనవరి 08, పల్లె వెలుగు :

సంక్రాంతి పండుగకు వెళ్లే ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా భద్రత చర్యలను జిల్లా ఎస్పి కె నరసింహ తో కలిసి,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.రాయినిగూడెం యూ టర్న్, 7స్టార్ హోటల్, పిల్లలమర్రి యూ టర్న్, జనగాం ఇ రోడ్డు, అంజనాపూరి జంక్షన్, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు చౌరస్తా, విజయ్ కాలనీ జంక్షన్, ఎఫ్ సి ఐ గోదాం జంక్షన్ లు వద్ద జరుగుతున్నా ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.ఒక్క రోడ్డు ప్రమాదం కూడా జరగకుండా పనిచేయాలని,సంక్రాంతి పండుగ దృష్ట్యా జాతీయ రహదారి 65 పై వాహనాల రద్దీ అధికంగా ఉంటుందని హైద్రాబాద్ నుండి సూర్యాపేట జిల్లా మీదుగా ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు వాహనాలు అధికంగా వెళ్తూ ఉంటాయి కావున ఈ క్రమంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా జిల్లా పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.టేకుమట్ల వద్ద రోడ్డు మరమత్తు చేయించడం జరిగిందని,జిల్లా పరిధిలో రోడ్డు ఆడబిడ్డలుగా తాము కేసీఆర్‌ను మేడారం జాతరకు ఆహ్వానించామని, ఆయన కూడా సానుకూలంగా స్పందించి జాతరకు వస్తానని చెప్పారని వెల్లడించారు. వెడల్పు చేయడం, బ్రిడ్జి ల నిర్మాణం పనులు జరుగుతున్నందున వాహనదారులు గమనించి నిదానంగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ ఆర్డీవో వేణు మాధవ్, డిఎస్పీ ప్రసన్నకుమార్, జాతీయరహదారి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎక్సిక్యూటిక్ ఇంజనీరు సీతారాములు, కావున ఈ క్రమంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా జిల్లా పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.టేకుమట్ల వద్ద రోడ్డు మరమత్తు చేయించడం జరిగిందని,జిల్లా పరిధిలో రోడ్డు ఆడబిడ్డలుగా తాము కేసీఆర్‌ను మేడారం జాతరకు ఆహ్వానించామని, ఆయన కూడా సానుకూలంగా స్పందించి జాతరకు వస్తానని చెప్పారని వెల్లడించారు. వెడల్పు చేయడం, బ్రిడ్జి ల నిర్మాణం పనులు జరుగుతున్నందున వాహనదారులు గమనించి నిదానంగా వెళ్లాలని సూచించారు.ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, వెంకటయ్య, రామారావు, ఎస్సైలు సాయిరాం, బాలు నాయక్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు టీకాలు తప్పనిసరి



వెల్దండ జనవరి 08 పల్లె వెలుగు దినపత్రిక:

గర్భాశయ క్యాన్సర్ నివారణకు తప్పనిసరిగా టీకాను వేయించుకోవాలని జిల్లా వైద్యాధికారి రవికుమార్ నాయక్ సూచించారు. గురువారం వెల్దండ మండలం కేంద్రంలోని ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి దస్త్రాలను, సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గర్భాశయ క్యాన్సర్ వ్యాప్తిలో దేశం రెండో స్థానంలో ఉందన్నారు. దేశంలో 40 శాతం మహిళలు ఈ వ్యాధితో మరణించారని, ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో కేంద్ర ప్రభుత్వం 9-15 ఏళ్ల విద్యార్థినులకు టీకా ఇవ్వాల్సి ఉండగా.. 14-15 మధ్య వయసు విద్యార్థినులకు ఉచితంగా ఈకావేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల విద్యాధికారి సింధు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా.. సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్



వెల్దండ జనవరి 08 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ గ్రామ అభివృద్ధి ధ్యేయమని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో వార్డు సభ్యులు గుద్దేటి కిష్టాల్ కాలనీ యువకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న ముళ్ళ చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు పురుషోత్తం చారి, మారేపల్లి శ్రీను, జంగిలి సునీత ఆనంద్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, మట్ట నిరంజన్ గౌడ్, గడుసు పెంటయ్య, గుద్దేటి జనార్ధన్, కాంగ్రెస్ యువ నాయకులు దాసరి మహేష్, గంగపోగు ఆంజనేయులు, కొప్పు వినోద్ కుమార్, ప్రశాంత్, ఈదులపల్లి రాజు, జోగు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను సన్మానించిన రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి



వెల్దండ జనవరి 08 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండలం పోతేపల్లి గ్రామ సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం.. గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు ఉడుత శివా యాదవ్, అశోక్, మార్కండేయుడు, అశోక్ కుమార్, రాజేందర్ గౌడ్, మల్లేష్ యాదవ్, బాలస్వామి, ఎగిరి శెట్టి శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దయ్య యాదవ్ ను పరామర్శించిన కేవీయన్ రెడ్డి



కల్వకుర్తి జనవరి 08 పల్లె వెలుగు దినపత్రిక:

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జూపల్లి మాజీ ఎంపీటీసీ ఎన్ పెద్దయ్య యాదవ్ తన కాలికి గాయమై.. హైదరాబాద్ లోని ఎల్బీనగర్ నందు ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విజయాన్ని తెలుసుకున్న రైతు కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వం పెద్దయ్య యాదవ్ ను అన్ని విధాలుగా ఆదుకుంటుందని , సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి ఆయన వైద్య సేవలు అందేలా చూస్తానని పెద్దయ్య కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

శుక్రవారం 08-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



## ఖాళీ అవుతున్న హైదరాబాద్ కిటకిటలాడుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్




జనవరి 08, పల్లె వెలుగు

సంక్రాంతి సెలవులకు సొంతూళ్లకు పయనమవుతున్న జనాలుజనసంద్రాన్ని తలపిస్తున్న రైల్వే స్టేషన్లుఇప్పటికే 150 ప్రత్యేక రైళ్లను అనౌన్స్ చేసిన దక్షిణ మధ్య రైల్వేతెలంగాణలో పాఠశాలలు, కళాశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ లో నివసిస్తున్న కుటుంబాలు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు పయనమవుతున్నాయి. ఉదయం నుంచే సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు ప్రయాణికులు పోటెత్తారు. సికింద్రాబాద్ స్టేషన్ అయితే పూర్తిగా రద్దీతో నిండిపోయింది. లగేజీలు, పిల్లలు, పెద్దలతో జనసంద్రం కనిపించింది.ఈ రద్దీని ముందుగానే అంచనా వేసిన దక్షిణ మధ్య రైల్వే ఇప్పటికే 150 స్పెషల్ ట్రైన్లను అనౌన్స్ చేసింది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, తిరుపతి వంటి ఏపీ ప్రాంతాలకు డిమాండ్ ఆకాశాన్నంటడంతో అదనపు సర్వీసులు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ స్టేషన్ పై ఒత్తిడి తగ్గించేందుకు... జనవరి 7 నుంచి 20 వరకు 27 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హైటెక్ సిటీ, చర్లపల్లి స్టేషన్లలో తాత్కాలిక హాల్ట్ కల్పించారు. దీనివల్ల ఐటీ కారిడార్‌లో ఉండే ఉద్యోగులు సికింద్రాబాద్ రాకుండా నేరుగా హైటెక్ సిటీలోనే రైలు ఎక్కే సౌకర్యం లభిస్తుంది, ఇది చాలా మందికి భారీ రిలీఫ్‌గా మారింది.సికింద్రాబాద్ స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్న కారణంగా ప్లాట్‌ఫామ్ 10 వైపు పార్కింగ్, ఎగ్జిట్ మార్గాలు మార్చారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా అదనపు సిబ్బంది, పోలీసు బలగాలను మోహరించారు. ఇక అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు తీసుకునేవాళ్లు 'రైల్ వన్' యాప్ ద్వారా టికెట్ బుక్ చేసుకుంటే 3 శాతం డిస్కౌంట్ లభిస్తుందని రైల్వే అధికారులు చెప్పారు.

## భారత మార్కెట్లపై ట్రంప్ ఎఫెక్ట్ రూ.8 లక్షల కోట్లు ఆవిరి




జనవరి 08, పల్లె వెలుగు

780 పాయింట్లతో నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్26,000 పాయింట్ల దిగువకు చేరుకున్న నిఫ్టీ500 శాతం సుంకాలు విధించేందుకు సిద్ధమైన ట్రంప్ ప్రభుత్వందేశీయ స్టాక్ మార్కెట్‌లు గురువారం భారీ నష్టాలతో ముగిశాయి. సూచీలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాలను చవిచూశాయి. భారత్, అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య సందిగ్ధత సూచీలపై ఒత్తిడి పెంచింది. రష్యాకు చెక్ పెట్టేందుకు భారత్ తదితర దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధం కావడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీనపరిచింది.అదే సమయంలో విదేశీ పెట్టుబడిదారులు అమ్మకాలకు మొగ్గు చూపడం, భౌగోళిక ఉద్రిక్తతలు వంటి అంశాలు మార్కెట్ నష్టాలకు మరింత ఆజ్యం పోశాయి. సెన్సెక్స్ ఒక దశలో 800 పాయింట్లకు పైగా నష్టపోయింది. చివరకి 780 పాయింట్ల నష్టంతో 84,181 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 రోజుల కనిష్ఠానికి చేరుకుని, 26,000 దిగువన ముగిసింది.మార్కెట్లు భారీగా నష్టపోవడంతో పెట్టుబడిదారుల సంపదగా భావించే బీఎస్ఈలో కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక్కరోజే రూ.8 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.480 లక్షల కోట్ల నుంచి రూ.472 లక్షల కోట్లకు తగ్గింది.సెన్సెక్స్ ఉదయం 84,778 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోనే కొనసాగుతూ, 84,180 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 264 పాయింట్లు నష్టపోయి 25,876 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, బీఎస్ఎన్ఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి.

# మంచి వ్యక్తులతో స్నేహం చేసి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి: జిల్లా ప్రిన్సిపల్ సెషన్ జడ్జి లక్ష్మి శారద, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కె నరసింహ

**డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు బ్రాండ్ అంబాసిడర్ గా మారాలిడ్రగ్స్ ఉపయోగించి బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు డ్రగ్ ఫ్రీ ఇండియా ర్యాలీ కి వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థులు**






జనవరి 08, పల్లె వెలుగు

విద్యార్థులు బంగారు భవిష్యత్ నిర్మించుకునేందుకు కలలను కని వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలని జిల్లా ప్రిన్సిపల్ సెషన్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ లక్ష్మి శారద అన్నారు. జాతీయ యువజన దినోత్సవం లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట పట్టణంలో ని కోర్ట్ భవనం నుండి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా పి ఎస్ ఆర్ సెంటర్ నుండి పోస్ట్ ఆఫీస్ మీదుగా జూనియర్ కళాశాల వరకు డ్రగ్ ఫ్రీ ఇండియా అవగాహనా ర్యాలీలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె నరసింహ లతో కలిసి జిల్లా ప్రిన్సిపల్ సెషన్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ లక్ష్మి శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో జిల్లా జడ్జి మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి చాప కింద నీరులా వ్యాపించి యువత జీవితాలను నిర్వీర్యం చేస్తుందని వాటిని సమాజం నుండి నిర్మూలించేందుకు జిల్లాలోని పరిపాలన, పోలీస్, న్యాయ శాఖలు కృషి చేస్తున్నాయని అన్నారు.డ్రగ్స్ ఉపయోగించడం వల్ల మనసు,శరీరం,వ్యక్తిత్వం నిర్వీర్యం చెంది తప్పుడు పనులు చేసేలా ప్రేరేపిస్తాయని వాటి వల్ల మనకి ఎలాంటి ఉపయోగం లేదని ఆరోగ్యానికి హానికరం అని మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి వాటిని తయారు చేసిన, రవాణా చేసిన, సేవించిన,అమ్మినా, కొనుగోలు చేసిన, తెలియక చేసిన నేరమవుతుందని ఎన్ డి ఎస్ ఏ యాక్ట్ ప్రకారం నేరమవుతుందని బయటికి రావడానికి కూడా బెయిల్ కూడా ఇవ్వకుండా శిక్షలు విధించడం జరుగుతుందని, 20 సంవత్సరాల నుంచి యావజీవ శిక్ష పడేలా కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు.మాదకద్రవ్యాలు తెలియక చేదించిన,బానిసైన వారి కొరకు రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి డాక్టర్ల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించి వారిని మాదకద్రవ్యాల నుండి బయట పడేసి యధావిధిగా జీవితం కొనసాగించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ న్యాయ సహాయం చేస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.జీవితంలో స్నేహితుల పాత్ర చాలా గొప్పదని జయాల్లో,అపజయాల్లో నేనున్నానంటూ వెన్ను తట్టే మంచి స్నేహితులు ఉంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని, అదే తప్పుడు స్నేహం అలవాటు అయితే చెడు మార్గాలలో వెళ్లి జీవితాలను నాశనం అవుతాయని తెలిపారు.మాదకద్రవ్యాలు పాఠశాలలో, కళాశాలలో చాక్లెట్స్ రూపంలో తయారుచేసి డ్రగ్స్ కు యువత ఎడిక్ట్ అయ్యేలా చేసి డ్రగ్స్ కు అలవాటు పడి తప్పుడు మార్గాలలో నేరాలు చేసేలా ప్రేరేపిస్తున్నారని వాటి నుంచి మనం ముందుగానే మేల్కొని చుట్టుపక్కల ఎక్కడైనా మాదకద్రవ్యాలు కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని డ్రగ్ ఫ్రీ సూర్యాపేట నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా భారతదేశంలో డ్రగ్స్ ను దూరం చేయుటకు డ్రగ్ ఫ్రీ ఇండియా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని డ్రగ్స్ ఉపయోగించడం వల్ల జీవితాలు,కుటుంబాలు ఆగమయవుతున్నాయని డ్రగ్స్ అమ్మకం ద్వారా వచ్చిన డబ్బులు సమాజంలో కలహాలు సృష్టించి అభివృద్ధి చెందకుండా చేసేందుకు ఉపయోగిస్తున్నారని తెలిపారు.పాఠశాలలో, కళాశాలలోని టీచర్స్ లెక్చరర్స్ విద్యార్థుల యొక్క ప్రవర్తన, అలవాట్ల పై నిఘా పెట్టాలని,మంచి ఆలోచనలు ఆచరణలోకి తీసుకొచ్చి కార్యాచరణగా అయి మంచి అలవాట్లుగా మారి మంచి క్యారెక్టర్ నిర్మించి మన గమ్యాన్ని చేర్చుతాయని తెలిపారు.విద్యార్థులకు కథ రూపంలో చెడు స్నేహం చేయటం ద్వారా డ్రగ్స్ ఉపయోగించటం వల్ల కలిగే నష్టాలను, మంచిగా చదవటం వల్ల కలిగే లాభాలను ఆసక్తి కలిగించేలా చెప్పారు.గ్రామీణ ప్రాంతాలలో నేడు డ్రగ్స్, గంజాయి ఉపయోగిస్తున్నారని వాటిని సమాజం నుండి తొలగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీయనుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎస్పి కె నరసింహ మాట్లాడుతూ యువత భారతదేశ గొప్ప వనరులని, బావి భారత పౌరులని సమాజం నుండి గంజాయి, డ్రగ్స్ తొలగించేందుకు విద్యార్థులే ప్రచారకర్తలుగా అంబాసిడర్ గా మారాలని కోరారు.డ్రగ్స్, గంజాయి అమ్మిన, కొనుగోలు చేసిన చట్టరిత్యా నేరమని కఠినమైన శిక్షలు పడతాయని, వాటిని సేదించటం వల్ల ఆరోగ్యం నాశనం అవుతుందని ఇలా చాలామంది మధ్యలోనే జీవితాలు కోల్పోతున్నారని అన్నారు. డ్రగ్స్, గంజాయి మహమ్మారి ని సమాజం నుండి కుక్కటివేళ్ళతో తీసివేయాలని సూచించారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం జిల్లా ఎస్పి అందరిచే ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం ప్లెక్సీ పై సంతకాలు చేశారు.డ్రగ్స్ ఫ్రీ ఇండియా ర్యాలీకి విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో సూర్యాపేట పట్టణ వీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు, ఫస్ట్ ఎడిషనల్ జూనియర్ జడ్జి అపూర్వ రవళి, సెకండ్ ఎడిషనల్ జూనియర్ జడ్జి మంచాల మమత,బార్ అసోసియేషన్ చైర్మన్ లింగయ్య, సెక్రటరీ రాజు,ఆర్ డి ఓ వేణుమాధవ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా అధికారులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు హాజరైనారు.

# టూరిజమే గేమ్ చేంజర్ ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు




జనవరి 08, పల్లె వెలుగు

కృష్ణా నది ఒడ్డున మెరీనా ప్రాజెక్టుకు ఏపీ కేబినెట్ ఆమోదంరూ.19,391 కోట్ల విలువైన పెట్టుబడులకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్రాష్ట్రంలో 11,753 కొత్త ఉద్యోగాలు కల్పించేలా నిర్ణయంఏపీ లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకారంపర్యాటకమే అసలైన గేమ్ ఛేంజర్ అన్న సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు వేదికైంది. అమరావతిలోని కృష్ణా నది తీరంలో ప్రతిష్ఠాత్మక మెరీనా ప్రాజెక్టు ఏర్పాటుతో పాటు, రాష్ట్రానికి రూ.19,391 కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 'గేమ్ ఛేంజర్'గా మార్చి, యువతకు భారీగా ఉపాధి కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలతో పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో మొత్తం 14 కొత్త సంస్థలు ఏర్పాటవుతాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. సమావేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా కృష్ణా నది తీరంలో మెరీనా ప్రాజెక్టుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాష్ట్రంలో సరకు రవాణా రంగాన్ని వ్యవస్థీకృతం చేసేందుకు 'ఏపీ లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఇతర ముఖ్యమైన నిర్ణయాలలో, రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ కోసం రూ.944.53 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాళిలో కొత్తగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు, జల్ జీవన్ మిషన్ కింద రూ.5,000 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చేందుకు కూడా కేబినెట్ అంగీకరించింది. ఎక్సైజ్ విధానంలో భాగంగా బార్లపై ఉన్న అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్నును ఉపసంహరించుకోవాలని, కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మంత్రులందరూ పాల్గొన్నారు. తాజా నిర్ణయాలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు మరింత ఊతమిస్తాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

## వీధి కుక్కలు భయాన్ని పసిగడతాయి భయపడేవాళ్లపైనే ఎక్కువగా దాడి చేస్తాయి

జనవరి 08, పల్లె వెలుగు




సుప్రీంకోర్టు వీధి కుక్కల నియంత్రణ కేసు విచారణలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలుమనిషి భయాన్ని కుక్కలు పసిగడతాయని, భయపడితే దాడి చేస్తాయని వ్యాఖ్యఎలుకల నియంత్రణకు కుక్కలు అవసరమన్న స్వచ్ఛంద సంస్థల వాదనకుక్కలకు బదులు పిల్లులను పెంచొచ్చు కదా అని సరదాగా వ్యాఖ్యానించిన ధర్మాసనంమనిషిలోని భయాన్ని కుక్కలు సులభంగా పసిగట్టగలవని, భయపడే వ్యక్తులపైనే అవి ఎక్కువగా దాడి చేస్తాయని సుప్రీంకోర్టు గురువారం కీలక వ్యాఖ్యలు చేసింది. పాఠశాలలు, ఆదేశాలను సవరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సమయంలో, "మీరు భయపడుతున్నారని తెలిస్తే కుక్కలు దాడి చేసే అవకాశం ఎక్కువ. ఇది మా వ్యక్తిగత అనుభవం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శుక్రవారం 08-01-2026

# అశోక్ నగర్‌లో నిరుద్యోగుల అరెస్టు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు

జనవరి 08, పల్లె వెలుగు




నిరుద్యోగుల అరెస్టు అప్రజాస్వామికమన్న కవితఅధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చిందని విమర్శవెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి, అందుకు అనుగుణంగా నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్‌రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయాలంటూ ఆందోళన చేస్తున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం దారుణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, నిరుద్యోగుల అరెస్టు అప్రజాస్వామికమని అన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ హామీలు గుప్పించిందని విమర్శించారు.ప్రస్తుతం జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు ఆందోళన చేస్తుంటే వారిని అరెస్టు చేయడం దుర్మార్గమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటివరకు 20 వేలకు మించి ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి, దానికి అనుగుణంగా నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన నిరుద్యోగులను వెంటనే విడుదల చేయాలని ఆమె కోరారు.కాగా, అశోక్ నగర్‌లోని సెంట్రల్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. వెంటనే జాబ్ క్యాలెండర్‌ను, నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గ్రంథాలయం నుంచి అశోక్ నగర్ చౌరస్తాకు ర్యాలీగా వచ్చారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఆందోళనకారులను చెదరగొట్టిన పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# పాకిస్థాన్ జాతీయతను దాచి ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగం మహిళా టీచర్‌పై కేసు

జనవరి 08, పల్లె వెలుగు




1979లో పాకిస్థానీని పెళ్లి చేసుకున్న ఫర్జానాపాకిస్థాన్ పౌరసత్వం లభించాక భర్తతో విడాకులుపాక్ జాతీయతను దాచి ఉపాధ్యాయురాలిగా భారత్ లో ఉద్యోగం సంపాదించిన ఫర్జానాపాకిస్థాన్ జాతీయురాలై ఉండి, ఆ విషయాన్ని దాచిపెట్టి ప్రాథమిక విద్యా విభాగంలో ఉద్యోగం పొందిన మహిళా ఉపాధ్యాయురాలిపై ఉత్తరప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాంపూర్ ప్రాంతానికి చెందిన మహిరా అక్తర్ అలియాస్ ఫర్జానా అనే మహిళ 1979లో పాకిస్థాన్ వ్యక్తిని వివాహం చేసుకున్నారని పోలీసులు తెలిపారు. ఆ తరువాత ఆమె పాకిస్థాన్ పౌరసత్వం పొందినట్లు పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాల అనంతరం భర్తతో విడాకులు తీసుకుని ఇద్దరు పిల్లలతో పాకిస్థాన్ వీసాపై ఆమె భారతదేశానికి వచ్చింది.ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుని, తాను భారతీయురాలినని చెప్పుకుంటూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సంపాదించింది. రాంపూర్ జిల్లాలోని ఓ గ్రామంలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఫర్జానాపై విద్యా శాఖ అధికారులు అంతర్గత విచారణ చేపట్టగా ఆమె పాకిస్థాన్ జాతీయురాలని తేలింది.నకిలీ పత్రాలతో ఉద్యోగం పొందినట్లు గుర్తించిన అధికారులు ఆమెను తొలుత సస్పెండ్ చేశారు. ఆ తరువాత ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ నేపథ్యంలో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'అన్వేష'తో 2026కి శ్రీకారం మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

జనవరి 08, పల్లె వెలుగు




తొలి ప్రయోగానికి సిద్ధమైన ఇస్రోఈ నెల 12న పీఎస్ఎల్వీ–సీ62 ద్వారా జువా–చీ1 ఉపగ్రహ ప్రయోగంవ్యవసాయం, పర్యావరణ పర్యవేక్షణ కోసం 'అన్వేష' ఉపగ్రహంప్రధాన ఉపగ్రహంతో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలు కూడాస్పెయిన్ స్టార్టప్ అభివృద్ధి చేసిన రీ–ఎంట్రీ టెక్నాలజీ ప్రదర్శనభారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ–సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు.ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహమైను 'అన్వేష' అని కూడా పేరు పెట్టారు. వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, పర్యావరణ పర్యవేక్షణ వంటి కీలక రంగాలలో దేశ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. "రాకెట్, ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ పూర్తయింది. ప్రయోగానికి ముందు జరగాల్సిన తనిఖీలు కొనసాగుతున్నాయి" అని ఇస్రో ఒక ప్రకటనలో వెల్లడించింది.ఈ ప్రయోగంలో స్పెయిన్‌కు చెందిన ఒక స్టార్టప్ అభివృద్ధి చేసిన 'కెస్ట్రెల్ ఇనీషియల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్' అనే ఒక చిన్న రీ–ఎంట్రీ వాహనాన్ని కూడా పరీక్షిస్తున్నారు. అన్ని ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టిన తర్వాత ఇది భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించి దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోనుంది.పీఎస్ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ ప్రయోగం కాగా, రెండు స్ట్రాప్–ఆన్ మోటార్లు కలిగిన పీఎస్ఎల్వీ–డీఎల్ వేరియంట్‌తో ఇది ఐదో ప్రయోగం. చంద్రయాన్–1, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య–ఎల్1 వంటి ఎన్నో ప్రతిష్ఠాత్మక ప్రయోగాలను పీఎస్ఎల్వీ విజయవంతంగా పూర్తి చేసింది. కాగా, గత ఏడాది మే నెలలో చేపట్టిన పీఎస్ఎల్వీ–సీ61 ప్రయోగం సాంకేతిక లోపం కారణంగా విఫలమైన విషయం తెలిసిందే.

# నాకు ముస్లింల ఓట్లు అవసరం లేదు: బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు

జనవరి 08, పల్లె వెలుగు




ఎప్పుడూ ముస్లింల ఇళ్లకు వెళ్లి ఓట్లు అడగలేదని, భవిష్యత్తులో అడగబోనని వ్యాఖ్యఇది తన వ్యక్తిగత అభిప్రాయమని, బీజేపీకి సంబంధం లేదన్న సురేశ్ పాసిసురేశ్ పాసి వ్యాఖ్యలతో బీజేపీకి సంబంధం లేదన్న బీజేపీ అధ్యక్షుడు శుక్లాబీజేపీ సీనియర్ నాయకుడు, జగదీశ్‌పూర్ శాసనసభ్యుడు సురేశ్ పాసి చేసిన కొన్ని వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. ముస్లింల ఓట్లు తనకు అవసరం లేదని ఆయన పేర్కొనడం వివాదాస్పదమైంది. ఆయన కుండబద్దలు కొట్టారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై పార్టీ జిల్లా అధ్యక్షుడు సుధాంశు శుక్లా స్పందిస్తూ, సురేశ్ పాసి వ్యాఖ్యలతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. "సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" అనే నినాదంతో తాము ముందుకెళతామని, సురేశ్ పాసి చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని ఆయన పేర్కొన్నారు.ఓట్ల కోసం ముస్లింల ఇళ్లకు తాను వెళ్లబోనన్న సురేష్ పాసి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అమేథి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రదీప్ సింఘాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలని ఆయన విమర్శించారు.

# డ్రగ్స్ దందా కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష




జనవరి 08, పల్లె వెలుగు

మెథాంఫెటమైన్‌లతో పట్టుబడిన భారతీయులునిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్ వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడిఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టడంతో మరణశిక్ష విధిస్తూ కోర్టు తీర్పుకువైట్ న్యాయస్థానం మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష విధించింది. హెరాయిన్, మెథాంఫెటమైన్‌లతో పట్టుబడిన ఇద్దరికి అక్కడి న్యాయస్థానం మరణ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ, ఇటీవల ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో నిఘా పెట్టి ఇద్దరు భారతీయులను అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథాంఫెటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని సమాచారం. ఈ మేరకు ఆధారాలను ప్రాసిక్యూటర్లు కోర్టులో ప్రవేశపెట్టగా, దోషులకు మరణశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

# బంగ్లాదేశ విద్యార్థి నేత హాదీ హత్యను భారత్‌తో ముడిపెట్టడంపై స్పందించిన షేక్ హసీనా

జనవరి 08, పల్లె వెలుగు




హత్య విషాదకరమని, ఖండించదగిన విషయన్న షేక్ హసీనాయూనస్ ప్రభుత్వంలో హింస పెరుగుతోందని ఆగ్రహంహాదీ హత్యను భారత్‌తో ముడిపెట్టడాన్ని తప్పుపట్టిన షేక్ హసీనాబంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యను భారత్‌తో ముడిపెట్టడాన్ని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఖండించారు. ఆమె ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, హాదీ హత్య విషాదకరమని, ఖండించదగినదని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక యూనస్ ప్రభుత్వంలో దేశంలో హింస పెరుగుతుందనడానికి ఇది నిదర్శనమని అన్నారు.ఉస్మాన్ హాదీ మరణాన్ని ప్రభుత్వం రాజకీయ సాధనంగా ఉపయోగించుకుంటోందని ఆమె ఆరోపించారు. ప్రజలను రెచ్చగొట్టడానికి, ప్రజాస్వామ్య సంస్థలపై దాడి చేయించేందుకు తీవ్రవాద గ్రూపులు ఉపయోగించుకుంటున్నాయని అన్నారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో తాత్కాలిక ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉస్మాన్ హాదీ హత్యను భారతదేశంతో ముడిపెట్టడానికి తాత్కాలిక ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె తప్పుబట్టారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న పని అని, భారత్‌పై ఆరోపణలు నిరాధారమని ఆమె అన్నారు. యూనస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విదేశీ కుట్ర అంటూ భారతదేశం వైపు వేలు చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు."ఈ హత్యను భారతదేశంతో ముడిపెట్టే ప్రయత్నాలు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నవే. పూర్తిగా నిరాధారం కూడా. బంగ్లాదేశ్‌కు భారత్ అత్యంత సన్నిహిత మిత్ర దేశం. అలాంటి దేశాన్ని శత్రువుగా చిత్రీకరించే ప్రయత్నాలు తాత్కాలిక ప్రభుత్వం చేస్తోంది" అని షేక్ హసీనా అన్నారు. హాదీ హత్యను భారత్‌తో ముడిపెట్టడం రెండు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న స్నేహం, పరస్పర విశ్వాసాన్ని దెబ్బతీయడమే అన్నారు. భారత్‌పై తాత్కాలిక ప్రభుత్వం అభిప్రాయాలు బంగ్లాదేశ్ ప్రజలకు వర్తించవని ఆమె అన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీపై శివసేన అధినేత ఉద్ధవ్ థాకరే కీలక వ్యాఖ్యలు

జనవరి 08, పల్లె వెలుగు




మోదీని ప్రధానిగా చేయాలని 2014, 2019లో తిరిగానన్న ఉద్ధవ్ థాకరేకానీ ఆయన నా పార్టీని విచ్ఛిన్నం చేశారని ఆరోపణబాల్ థాకరే ఉన్నంత కాలం బీజేపీ జాగ్రత్తగా ఉండేదన్న ఉద్ధవ్ థాకరేప్రధానమంత్రి నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయాలనే ఉద్దేశంతో తాను రెండుసార్లు ఆయన కోసం ప్రచారం చేస్తే, ఆయన మాత్రం ఇప్పుడు తనకు రాజకీయంగా ముగింపు పలకాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీటీఐ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ, మోదీని ప్రధానిగా చేయడానికి తాను 2014, 2019లలో ప్రచారం చేశానని గుర్తు చేశారు. అయితే, ఆయన తన పార్టీని విచ్ఛిన్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు పర్యాయాలు ఆయన కోసం ప్రచారం చేసినందుకు తనకు బాధగా, కోపంగా ఉందని అన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర నుంచి ముంబైని వేరు చేయాలన్న ఉద్దేశం బీజేపీకి ఎప్పటి నుంచో ఉందని ఆయన ఆరోపించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



## భారీ ఓపెనింగ్స్‌కు సిద్ధమైన ‘ది రాజా సాబ్‘ బాక్సాఫీస్ వద్ద ప్రభాస్ హవా!

జనవరి 08, పల్లె వెలుగు




ప్రభాస్ ‘ది రాజా సాబ్‘ చిత్రానికి భారీ ఓపెనింగ్స్ వచ్చే అవకాశంఅడ్వాన్స్ బుకింగ్స్‌లో జోరు చూపిస్తున్న సినిమాఏపీలోనే అత్యధికంగా రూ. 3.49 కోట్ల వసూళ్లుతమిళ చిత్రం జన నాయగన్ వాయిదాతో కలిసొచ్చిన అవకాశంసంక్రాంతి కానుకగా రేపు (జనవరి 9) ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రంపాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి బాక్సాఫీస్‌పై తన పట్టును నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన కథానాయకుడిగా, విభిన్న చిత్రాల దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ‘ది రాజా సాబ్‘ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం రేపు (జనవరి 9) ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ హారర్ కామెడీ సినిమా విడుదల కాకముందే అడ్వాన్స్ బుకింగ్స్‌లో సత్తా చాటుతోంది. తొలిరోజు భారీ ఓపెనింగ్స్‌కు రంగం సిద్ధమైనట్లు ట్రేడ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రముఖ టికెటింగ్ ట్రాకర్ సక్నిల్క్ నివేదికల ఆధారంగా ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ఇప్పటికే అంచనాలను మించిపోయాయి. ఇప్పటివరకు బ్లాక్ చేసిన సీట్లు మినహాయించి, దేశవ్యాప్తంగా సుమారు 1,52,027 టికెట్లు అమ్ముడయ్యాయి. దీని ద్వారా రూ. 4.31 కోట్ల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా మొత్తం 2,961 షోలు ప్రదర్శనకు సిద్ధం కాగా, సగటున ప్రతి షోకు 51 మంది ప్రేక్షకుల ఆక్యుపెన్సీతో బుకింగ్స్ దూసుకుపోతున్నాయి.

## ఏపీకి ‘చీఫ్ జాబ్ క్రియేటర్‘ మంత్రి నారా లోకేశ్ పై ‘ది వీక్‘ ‘ది వీక్‘

జనవరి 08, పల్లె వెలుగు




తాజా కవర్ పేజీపై మంత్రి నారా లోకేశ్ఏపీకి ‘చీఫ్ జాబ్ క్రియేటర్‘గా లోకేశ్ కు ప్రత్యేక గుర్తింపులోకేశ్ పాలన వేగవంతం, జవాబుదారీతనంతో ఉందని హోంమంత్రి అనిత ప్రశంస‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‘ నినాదం కాదు, నిబద్ధత అని వెల్లడియువత, ఉద్యోగాలే లక్ష్యంగా ఏపీకి పెట్టుబడులు ఆకర్షిస్తున్నారని కితాబుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాలన దక్షత, దార్శనికత జాతీయ స్థాయిలో విస్తృత గుర్తింపు పొందుతున్నాయి. ప్రతిష్ఠాత్మక జాతీయ పత్రిక ‘ది వీక్‘ తమ కొత్త సంచికలో లోకేశ్ ఫొటోను కవర్ పేజీపై ప్రచురించి, ‘ఏపీకి చీఫ్ జాబ్ క్రియేటర్‘ (ఉద్యోగాల సృష్టికర్త) అని అభివర్ణించింది. దీనిపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. లోకేశ్ పాలనా శైలిపై, ఆయన లక్ష్యాలపై ప్రశంసల వర్షం కురిపించారు. లోకేశ్... పరిపాలనలో వేగం, ఆవిష్కరణలు, జవాబుదారీతనాన్ని తీసుకొస్తున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ““స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‘ అనేది కేవలం నినాదం కాదని, అది ప్రజలకు, అవకాశాలకు ప్రభుత్వం ఇస్తున్న బలమైన నిబద్ధత అని“ ఆమె స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి అనుభవం, స్పష్టమైన సంస్కరణల దృక్పథంతో లోకేశ్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఉద్యోగాలు, నైపుణ్యాలు, పెట్టుబడిదారుల విశ్వాసంపై లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారని, ఇది ఆర్థిక వృద్ధిని ప్రజల ఉపాధిగా మార్చాలనే ఆయన బలమైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమలకు అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా మారుస్తున్నారని కొనియాడారు. పారిశ్రామిక వర్గాలు ప్రభుత్వంపై నమ్మకం ఉంచడం, రాష్ట్రం సరైన దిశలో పయనిస్తోందన్న విశ్వాసాన్ని బలపరుస్తోందని ఆమె పేర్కొన్నారు.కాగా, ‘ది వీక్‘ మ్యాగజైన్ కూడా లోకేశ్ గురించి పలు ఆసక్తికర విషయాలను తన కవర్ పేజీపై హైలైట్ చేసింది. కేవలం మాటలు చెప్పడమే కాకుండా, చేతలతో వేగం చూపిస్తూ పెట్టుబడులను ఆకర్షించడమే లోకేశ్ లక్ష్యమని పేర్కొంది. స్టాన్‌ఫోర్డ్, కార్నెగీ మెలన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలలో ఆయన పొందిన ఉన్నత విద్య, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఊతమిస్తోందని తెలిపింది. “నేను కేవలం మంత్రిని కాదు, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే ‘చీఫ్ జాబ్ క్రియేటర్‘గా గుర్తింపు పొందాలనుకుంటున్నాను“ అన్న ఆయన ఆశయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. తండ్రి చంద్రబాబు హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన స్ఫూర్తితో, లోకేశ్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఒక పారిశ్రామిక శక్తి కేంద్రంగా (ఇండస్ట్రియల్ పవర్‌హౌస్) తీర్చిదిద్దుతున్నారని ‘ది వీక్‘ విశ్లేషించింది.

## వీధి కుక్కల సమస్యను మగవారితో పోల్చిన సినీ నటి రమ్య




వీధి కుక్కలను ఆశ్రయ కేంద్రాల్లో ఉంచాలన్న సుప్రీంకోర్టుకుక్కల్లో ఏది కాటేస్తుందో, ఏది కాటేయదో ముందుగా తెలుసుకోవడం కష్టమని వ్యాఖ్యమగాళ్లు కూడా ఎవరు అత్యాచారం చేస్తారో, ఎవరు హత్య చేస్తారో తెలియదన్న రమ్యకన్నడ చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందిన రమ్య... ఆ తర్వాత రాజకీయాల్లో సైతం తనదైన ముద్ర వేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఆమె యాక్టివ్ పాలిటిక్స్ కు దూరంగా ఉన్నారు. చిత్రరంగంలోకి తిరిగి వచ్చిన ఆమె ఒక సినిమా నిర్మాణ సంస్థను కూడా స్టార్ట్ చేశారు. రాజకీయాల నుంచి దూరమైనా సామాజిక అంశాలపై స్పందిస్తూ యాక్టివ్‌గా ఉంటున్నారు. ముఖ్యంగా జంతు ప్రేమికురాలైన రమ్య... మూగ జీవుల హక్కులు, వీధి కుక్కల సమస్యలపై తరచూ తన అభిప్రాయాలు చెబుతుంటారు.గత ఏడాది వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. వీధి కుక్కలను ఆశ్రయ కేంద్రాల్లో ఉంచాలని సుప్రీం సూచించింది. ఈ సూచనపై రమ్యతో పాటు దేశవ్యాప్తంగా కుక్కల ప్రేమికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు చోట్ల నిరసనలు కూడా జరిగాయి. తాజాగా ఇదే అంశంపై మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు, వీధి కుక్కలను వాటి ప్రవర్తన ఆధారంగా వర్గీకరించడం సాధ్యం కాదని చెప్పింది. ఈ కుక్క కాటేస్తుంది, ఈ కుక్క కాటేయదు అని ముందుగా తెలుసుకోవడం అసాధ్యమని... అందుకే అన్ని వీధి కుక్కలను ఆశ్రయ కేంద్రాల్లో ఉంచడమే సరైనదని అభిప్రాయం వ్యక్తం చేసింది.ఈ వ్యాఖ్యలపై రమ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో స్పందిస్తూ... మగాళ్లను కూడా అర్థం చేసుకోవడం చాలా కష్టమని, వారు ఎప్పుడు అత్యాచారం చేస్తారో, ఎప్పుడు హత్య చేస్తారో తెలియదని, అలాంటప్పుడు పురుషులందరినీ జైలులో పెట్టేయాలా అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల సమస్యను పురుషులతో పోల్చడం సరికాదని పలువురు మండిపడుతున్నారు.

## శివాజీ విషయంలో పాజిటివ్ గా మాట్లాడిన అనసూయ!




శివాజీ ఎంతో కష్టపడి ఇండస్ట్రీలో పైకి ఎదిగారన్న అనసూయఇతరులు తన మాట వినేంత గౌరవం సంపాదించుకున్నారని వ్యాఖ్యఅబ్బాయిలకు కూడా బాధ్యతను గుర్తు చేసి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదన్న అనసూయ‘దండోరా’ సినిమా ఈవెంట్‌లో హీరోయిన్ల డ్రెస్సింగ్ గురించి సీనియర్ యాక్టర్ శివాజీ చేసిన వ్యాఖ్యలు భారీ వివాదాన్ని రేపిన సంగతి తెలిసిందే. హీరోయిన్లు పద్ధతిగా ఉండాలని, నిధి అగర్వాల్‌కు జరిగిన ఇన్సిడెంట్‌ను ఉదాహరణగా చూపిస్తూ ఆయన మాట్లాడటం అనేక మంది ఆడవాళ్లను కోపం తెప్పించింది. అనసూయ భరద్వాజ్, చిన్మయి శ్రీపాద లాంటి వారు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. తప్పు చేసే వాళ్లను వదిలేసి మాకు నీతులు చెబుతారా అంటూ అనసూయ ఫైర్ అవ్వడంతో ఈ గొడవ ‘శివాజీ వర్సెస్ అనసూయ’గా మారిపోయింది. నాగబాబు, ప్రకాష్ రాజ్ లాంటి వారు అనసూయకు మద్దతు పలికారు. సోషల్ మీడియా రెండు వర్గాలుగా విడిపోయింది.కానీ ఇప్పుడు సడెన్‌గా ట్విస్ట్ వచ్చింది. అనసూయ తన రూట్ మార్చి శివాజీ ఉద్దేశాన్ని పాజిటివ్‌గా అర్థం చేసుకుంటూ మాట్లాడారు. శివాజీ ఎంతో కష్టపడి ఇండస్ట్రీలో ఈ స్థాయికి చేరుకున్నారని, ప్రజలు ఆయన మాట వినేంత గౌరవం సంపాదించారని అనసూయ పేర్కొన్నారు. ఆడపిల్లల భద్రత కోసం ఆయన పడిన ఆరాటం వెనుక మంచి ఉద్దేశమే ఉందని ఒప్పుకున్నారు. అయితే కేవలం అమ్మాయిలకు మాత్రమే కాకుండా అబ్బాయిలకు కూడా వాళ్ల బాధ్యతను గుర్తు చేసి ఉంటే ఈ వివాదమే రాదని సున్నితంగా సర్దిచెప్పారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అనసూయ సున్నితమైన ఈ స్పందనతో కొద్ది రోజులుగా సాగుతున్న మాటల గొడవకు ఒక మంచి ముగింపు పడినట్లయింది.

## నాయుడుపేటలో బట్టల షో రూమ్ ను ప్రారంభించిన పాయల్ రాజ్



ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా మారుతున్న ప్రారంభోత్సవాలునిర్వాహకుల అత్యుత్సాహాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలుప్రజల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు నాయుడుపేట:ప్రజల పట్ల అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం,షాపుల ప్రారంభోత్సవాలలో నిర్వాహకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రమాదకరంగా మారుతున్నాయి. అయినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ఎలాంటి స్థలాల్లో అనుమతులు ఇస్తున్నారు. చూసుకోకుండా ఉన్న వారి కోసమే పాలన అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. గురువారం నాయుడుపేట పట్టణంలో జరిగిన ప్రారంభోత్సవం ప్రజా జీవనానికి అనేక ఇబ్బందులు సృష్టించాయి. తెలుగు సినిమా హీరోయిన్ ఆర్ఎక్స్ 100 పేమ్ పాయల్ రాజ్ పుత్ గురువారం నాయుడుపేట పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ఒక బట్టల షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసి సందడి చేసింది.నాయుడుపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మైత్రి బట్టల షో రూమ్ ను సినీ హీరోయిన్ పాయల్ రాజ్పుత్ ప్రారంభించారు గత వారం రోజులుగా ఈ షో రూమ్ ప్రారంభోత్సవానికి హీరోహిన్ పాయల్ రాజ్ పుత్, యాంకర్ అనసూయ విచ్చేస్తున్నట్లు నిర్వాహకులు పట్టణంలో విపరీతమైన పబ్లిసిటీ చేయించారు వీరు చేయించిన విస్తృత ప్రచారానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం 12 గంటల పాయల్ రాజ్ పుత్ విచ్చేయగా రెండు గంటల వరకు సందడి చేసి ఆమె వెళ్లిపోయిన తరువాత అనసూయ విచ్చేసింది ఆమె వెళ్లేంతవరకు కూడా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ట్రాఫిక్ ఆపేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు. నాయుడుపేట పట్టణం నుంచి నాయుడుపేట చుట్టుపక్కల పల్లెలకు మరియు నెల్లూరు వెళ్లే ప్రధాన మార్గం పక్కన షోరూం నిర్మించడంతో నిర్వాహకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రధాన మార్గాన్ని మూసివేసి రోడ్డుపై నిర్లక్ష్యంగా డీజే నిర్వహించడంతో నిత్యం పనుల నిమిత్తం పల్లెల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలు రోడ్లపై వాహనాలు నిలిచిపోయి ఇబ్బందులు పడ్డారు. ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

## చెప్పిన టైంకే ‘పెద్ది’



ఏఆర్ రెహమాన్ 59వ పుట్టిన రోజు సందర్భంగా రామ్ చరణ్ నటిస్తున్న ‘పెద్ది’ చిత్రబృందం స్పెషల్ పోస్టర్‌ని విడుదల చేసింది. ఉప్పెన ఫేం బుచిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం విడుదల వాయిదా పడిందని కొంతకాలంగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తాజా పోస్టర్ ద్వారా చిత్ర బృందం ఈ వార్తలకి ఫుల్‌స్టాప్ పెట్టింది. మార్చి 27, 2026న రామ్ చరణ్ బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ ఉంటుందని ప్రకటించింది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, కన్నడ నటుడు శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంట్ చేస్తున్నాయి.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శుక్రవారం 08-01-2026

## క్రీడా విభాగం

# బోణీ కొట్టేదెవరో.....

## టీ ట్వంటీ వరల్డ్ కప్ న్యూజిలాండ్ జట్టు ప్రకటన



ఎతొలి మ్యాచ్‌లో ముంబయితో బెంగళూరు ధ నేటినుంచి మహిళల ప్రీమియర్ లీగ్రాత్రి 7.30గం॥ల నుంచినవీ ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) టోర్నీ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్, 2024 ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య శుక్ర వారం జరిగే తొలి మ్యాచ్‌తో 2026 డబ్ల్యుపిఎల్ సీజన్-4 షురూ కానుంది. భారత జట్టు కెప్టెన్, వైస్ కెప్టెన్లు వేర్వేరు ఫ్రాంచైజీల తరపున సారథ్య బాధ్యతలు అందుకొని టోర్నీ బరిలో దిగుతున్నారు. 2025 ఐసిసి మహిళల ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరిగిన డివై పాటిల్ స్టేడియంలో డబ్ల్యుపిఎల్ తొలి మ్యాచులు జరగనున్నాయి. గురువారం జరిగిన ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐదు ఫ్రాంచైజీల కెప్టెన్లు పాల్గొన్నారు. బెంగళూరు, ముంబయి, ఢిల్లీ క్యాపిటల్స్‌కు స్వదేశీ, యుపి వారియర్స్, గుజరాత్ జెయింట్స్‌కు విదేశీ ప్లేయర్లు కెప్టెన్లుగా వ్యవహరిస్తు న్నారు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు జెమీమా రోడ్రిగ్స్ తొలి సారి పగ్గాలు అందుకుంది. ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై కీలక ఇన్నింగ్స్ ఆడిన రోడ్రిగ్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ ఆశలు పెట్టుకుంది.రౌండ్ రాబిన్ లీగ్‌లో ఒక్కో జట్టు మిగిలిన జట్లతో రెండేసిసార్లు తలపడనుండగా.. లీగ్ దశలో మొత్తం ఐదు జట్లు 20 మ్యాచ్‌లు ఆడనున్నాయి. లీగ్ దశ ముగిసిన అనంతరం టాప్-3 జట్లు నాకౌట్‌కు చేరతాయి. గ్రూప్ టాపర్‌కు నేరుగా ఫైనల్ బెర్త్ దక్కనుండగా.. 2, 3 స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరనుండగా.. 4, 5 స్థానాల్లో నిలిచిన జట్లు గ్రూప్ దశలోనే నిష్క్రమిస్తాయి. ముంబయి ఇండియన్స్ 2023 డబ్ల్యుపిఎల్ ఆరంభ టోర్నీతో పాటు, 2025లో టైటిళ్లను కైవసం చేసుకోగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2024 సీజన్ విజేత. ఈ రెండు జట్లు మాత్రమే మూడుసార్లు డబ్ల్యుపిఎల్ టైటిళ్లను కైవసం చేసుకున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, యుపి క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్ జట్లను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. గుజరాత్ జెయింట్స్ కెప్టెన్, ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ అష్లీ గార్డినర్ ఫామ్



అందుకుంటే ఆ జట్టు టైటిల్ కొట్టడం ఖాయం. దీంతో 2026 డబ్ల్యుపిఎల్ సీజన్ హోరాహోరీగా సాగడం ఖాయం.ముంబయి ఇండియన్స్ మహిళలు: హర్మన్‌ప్రీత్(కెప్టెన్), అమన్‌జ్యోత్ కౌర్, అమేలియా కేర్, హీలీ మాథ్యూస్, నల్లా రెడ్డి, నాట్ స్కీవర్ బ్రంట్, నికోలా క్యారీ, పూనమ్ ఖెమ్నార్, సజీవన్ సజనా, సంస్కృతి గుప్తా, త్రివేణి వశిష్ట, కమిలిని, రహిల ఫిర్దౌస్(వికెట్ కీపర్లు), ఇల్లింగ్‌వర్, ఇషాక్, షబ్నిమ్.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళలు : స్మృతి మంధాన(కెప్టెన్), జార్జియా వోల్, అరుంధతి రెడ్డి, హేమలత, గౌతమి నాయక్, గ్రేస్ హారిస్, నదీన్-డి-క్లార్క్, పూజా వస్త్రాకర్, ప్రేమ రావత్, రాధా యాదవ్, సయాలీ సత్‌ఘరే, కుమార్ ప్రత్యేష, రీచా ఘోష్(వికెట్ కీపర్లు), లారెన్ బెల్, లిన్సే స్మిత్. శ్రేయాంక పాటిల్.

## టీమిండియాకు ఊహించని దెబ్బ కివీస్ సిరీస్‌కు తిలక్ దూరం..!



క్రీడలు : భారత క్రికెట్ జట్టుకు అనూహ్య ఎదురుదెబ్బ తగిలింది. న్యూజిలాండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు యువ బ్యాటర్ తిలక్ వర్మ దూరమయ్యే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా ఇంకా ప్రకటించకపోయినా, గాయం కారణంగా అతడు ఈ సిరీస్‌లో పాల్గొనలేరని విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. జనవరి 21 నుంచి భారత్-న్యూజిలాండ్ టీ20 సిరీస్ ప్రారంభం కానుంది.పొత్తికడుపు గాయంతో బాధపడుతున్న తిలక్ ఒ.ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం ఒ తిలక్ వర్మ ప్రస్తుతం పొత్తికడుపు (అబ్డమన్) గాయంతో బాధపడుతున్నాడు. ఆ గాయం పూర్తిగా మానడానికి మరికొంత సమయం అవసరమవుతుందని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతడిని కివీస్‌తో జరిగే టీ20 సిరీస్‌కు దూరంగా ఉంచాలని టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు సమాచారం.అస్సాం ఆల్ రౌండర్ పేరు ఒ.తిలక్ గైర్హాజరీతో జట్టులో ఖాళీ ఏర్పడగా, అతడి స్థానంలో ఎవరిని ఎంపిక చేస్తారన్నదానిపై ఆసక్తి నెలకొంది. టెస్టులు, వన్డేల్లో భారత కెప్టెన్‌గా ఉన్న శుభ్‌మన్ గిల్‌కు ఈ అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని సమాచారం. ప్రస్తుతం అతడి ఫామ్ కారణంగానే మేనేజ్‌మెంట్ ఆ దిశగా ఆలోచించట్లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అస్సాం ఆల్‌రౌండర్ రియాన్ పరాగ్ పేరు బలంగా వినిపిస్తోంది. భుజం గాయం నుంచి అతడు పూర్తిగా కోలుకుంటే.. తిలక్‌కు బదులుగా జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.తిలక్‌కు శస్త్ర చికిత్స ఒప్రస్తుతం తిలక్ వర్మ రాజ్‌కోట్‌లో జరుగుతున్న విజరు హజారే ట్రోఫీలో పాల్గొంటున్నారు. బుధవారం ఉదయం అల్పాహారం చేసిన అనంతరం అతడికి తీవ్ర పొత్తికడుపు నొప్పి రావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల నివేదికలను బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వైద్యులకు పంపించారు. వారి సూచన మేరకు తిలక్‌కు శస్త్రచికిత్స అవసరమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ అనంతరం పూర్తిగా కోలుకోవడానికి మూడు నుంచి నాలుగు వారాల సమయం పట్టే అవకాశం ఉందని సమాచారం.ఫిబ్రవరిలో టీ20 వరల్డ్ కప్‌లో తిలక్ ఉంటారా ?ఇటీవల టీ20 ఫార్మాట్‌లో నిలకడగా రాణిస్తున్న తిలక్ వర్మ జట్టులో లేకపోవడం భారత్‌కు గణనీయమైన లోటేనని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. న్యూజిలాండ్ లాంటి బలమైన జట్టుతో సిరీస్‌కు ముందు తిలక్‌కు గాయం టీమిండియాకు ఆందోళన కలిగిస్తోంది. అయితే అభిమానులు తిలక్ త్వరగా కోలుకుని మళ్లీ జట్టులోకి రావాలని ఆశిస్తున్నారు. భారత జట్టు ఆందోళన కేవలం కివీస్ సిరీస్ వరకే కాకుండా.. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్‌కప్‌పైనే ఎక్కువగా దృష్టి పెట్టింది. ఆ కీలక టోర్నమెంట్‌కు తిలక్ వర్మ అందుబాటులో ఉంటారా ? అన్న ప్రశ్నే ఇప్పుడు టీమిండియా మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది.

## శ్రేయస్, సిరాజ్‌కు పిలుపు షమీ, గైక్వాడ్‌లకు నిరాశ...



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించిన బిసిసిఐ ముంబయి: భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) సెలెక్షన్ కమిటీ న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించింది. బిసిసిఐ శనివారం ప్రకటించిన మూడు వన్డేల సిరీస్‌లో ఆడే 15మంది ఆటగాళ్ల బృందానికి శుభ్‌మన్ గిల్ సారథ్యం వహించనున్నాడు. రిషబ్ పంత్ స్టాండ్‌బై వికెట్ కీపర్‌గా ఎంపికకాగా.. శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ సాధిస్తే.. జట్టుతో కలవనున్నాడు. దీంతో చాలాకాలం తర్వాత శ్రేయస్ అయ్యర్, మహ్మద్ సిరాజ్‌లకు వన్డేల్లో చోటు దక్కింది. సెలెక్షన్ కమిటీ ప్రకటించిన 15మంది ఆటగాళ్ల జట్టులో వీరిద్దరూ చోటు దక్కించుకోగా.. స్టార్ పేసర్ మహ్మద్ షమీకి మరోసారి నిరాశ తప్పలేదు.

## హ్యాట్రిక్ టైటిల్‌పై ముంబయి గురి



7,2026 ఎ9నుంచి మహిళా ప్రీమియర్ లీగ్‌నవీ ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) సీజన్-4కు రంగం సిద్ధమైంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ హ్యాట్రిక్ టైటిల్‌పై గురిపెట్టగా ఆ జట్టుకు ఈసారి బెంగళూరు, గుజరాత్‌లనుంచి గట్టి పోటీ ఎదురు కానుంది. ఆడిన మూడు సీజన్‌లలో రెండుసార్లు సునాయాసంగా టైటిల్ చేజిక్కించుకున్న ముంబ యికి 2024లో తొలిసారి స్మృతి మంధాన సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) చెక్ పెట్టింది. దీంతో ఆ జట్టు తొలిసారి టైటిల్‌ను సాధించింది.గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా 5జట్ల మధ్య డబ్ల్యుపిఎల్ సంగ్రామం జరగనుండగా.. టోర్నీలో మొత్తం 22మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈసారి నవీ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడి యంలో మాత్రమే డబ్ల్యుపిఎల్ లీగ్ జరుగుతుంది. మహిళా క్రికెట్‌కు ఆదరణ పెరగాలన్న ఉద్దేశ్యంతో బిసిసిఐ టికెట్‌ను కేవలం 100 రూపాయల ప్రారంభ ధరగా నిర్ణయించింది. 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య డివై పాటిల్ స్టేడియం, నవీ ముంబయిలో జరుగుతుంది. ఆ తర్వాత జనవరి 10న డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ రోజు తొలి మ్యాచ్‌లో యుపి వారియర్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య, రెండో మ్యాచ్ ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగనున్నాయి. ఫిబ్రవరి 1తవరకు డబుల్ రౌండ్ రాబిన్ మ్యాచ్‌లు జరుగుతాయి.గుజరాత్ ఫీల్డింగ్ కోచ్‌గా సారా టేలర్‌గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ కొత్త ఫీల్డింగ్ కోచ్‌ను నియమించింది. అంతర్జాతీయ క్రిఎట్‌లో సుదీర్ఘ అనుభవమున్న ఇంగ్లండ్ వెటరన్ సారా టేలర్‌కు ఫీల్డింగ్ కోచ్ బాధ్యతలు అప్పగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ ప్రకటించింది. 13ఏళ్ల కెరీర్‌కు 2019లో వీడ్కోలు పలికింది. మూడు ఫార్మట్లలో 226 మ్యాచులు ఆడిన సారా 6,500 పరుగులు సాధించింది. మహిళా క్రిఎట్‌కు విశేష సేవలందించిన ఆమెకు 2025లో ఐసిసి హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. అనంతరం కోచ్‌గా కౌంటీల్లో ఇంగ్లండ్ సీనియర్ జట్టుకు సేవలందించింది.

## రూట్ సెంచరీ ఇంగ్లండ్ 384 ఆలౌట్



ఆస్ట్రేలియా 166/2యాషెస్ సిరీస్ చివరి యాషెస్ సిరీస్ చివరి టెస్ట్‌లో ఇంగ్లండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ భారీ శతకంతో మెరిసాడు. మరోవైపు హ్యారీ బ్రూక్ కూడా అర్ధసెంచరీతో రాణించడంతో ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 384పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఆస్ట్రేలియా రెండోరోజు ఆట ముగిసేసరికి 2వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(91 నాటౌట్) సెంచరీకి చేరువులో నిలువగా.. వెథర్లాండ్(21), మార్నస్ లబూషేన్(48) ఔటయ్యారు. వీరిద్దరి జోరుతో పటిష్ట స్థితిలో నిలిచిన స్మిత్ సేన తొలి ఇన్నింగ్స్‌లో మరో 218 పరుగులు వెనకబడి ఉంది. ఓవర్‌నైట్ స్కోర్ 3వికెట్ల నష్టానికి 211 పరుగులతో సోమవారం ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్‌ను రూట్, బ్రూక్ ఆదుకున్నారు. వీరిద్దరూ 4వ వికెట్‌కు 169పరుగులు జోడించారు. మిడిలార్డర్ క్రీజులో పాతుకుపోవడంతో తొలిసారి ఆలౌట్ గండం తప్పించుకున్న ఇంగ్లండ్‌ను నెసెర్(4/60) దెబ్బకొట్టాడు. చివర్లో ఇంగ్లండ్ కీపర్ జేమీ స్మిత్(46)ల మెరుపులతో రాణించాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ తొలిరోజు వెలుతురు లేమి కారణంగా 45 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైనా పర్యాటక జట్టు మిడిలార్డర్ బ్యాటర్లు క్రీజునంటుకుపోయారు. ఓపెనర్లు బెన్ డకెట్(27), జాక్ క్రాలే(16)లు శుభారంభమిచ్చినా స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాను బెన్ స్టోక్స్ దెబ్బకొట్టారు. వెథర్లాండ్(21)ను ఔట్‌చేసి తొలి బ్రేక్ అందించాడు. ఆ తర్వాత లబూషేన్, హెడ్ కలిసి 2వ వికెట్‌కు 105పరుగులు జోడించారు. మరికొద్ది సేపట్లో రెండోరోజు ఆట ముగుస్తుందనగా లబూషేన్‌ను బెన్ స్టోక్స్ ఔట్ చేసి రెండో బ్రేక్ అందించాడు. క్రీజ్‌లో హెడ్(91)కి తోడు నెసెర్(1) ఉన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com